





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 302 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 8 జూలై 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :302 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 8 JULY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


## టీడీపీలో కష్టపడేవారికే పదవులు..
# రాజీపడే ప్రసక్తే లేదు

- ఈ నెలాఖరులోగా ఏఎంసీ, దేవాలయ కమిటీల నియామకం పూర్తి చేస్తామన్న మంత్రి
- గత పొరపాట్లు పునరావృతం కానివ్వం.. పార్టీలో సంస్కరణలు తెస్తామని వెల్లడి
- ప్రతి 4 నెలలకోసారి కేడర్ ప్రజల్లోకి వెళ్లేలా ప్రత్యేక కార్యక్రమాలకు ప్రణాళిక
- త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఈ ఏడాదే నిరుద్యోగ భృతి ఇస్తామన్న లోకేశ్




**పెన్ పవర్ డెస్క్:**టీడీపీలో ఇకపై కష్టపడి పనిచేసే వారికే పదవులు దక్కుతాయని, ఈ విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించి గౌరవించడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఆయన అన్నారు. నెల్లూరులోని అనిల్ గార్డెన్స్‌లో నిర్వహించిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో లోకేశ్ పాల్గొని కీలక ప్రసంగించారు. గతంలో జరిగిన పొరపాట్లను పునరావృతం చేయబోమని, పార్టీలో ఏమైనా తప్పులు జరిగితే సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉన్నామని లోకేశ్ తెలిపారు. కార్యకర్తల అభీష్టం మేరకు ఈ నెలాఖరులోగా నామినేటెడ్ పదవులైన వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ), దేవాలయ కమిటీలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు, ప్రతి నాలుగు నెలలకోసారి కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లేలా సరికొత్త కార్యక్రమాలను రూపొందిస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై లోకేశ్ విమర్శలు గుప్పించారు. "సొంత కార్యకర్తలను కారు కింద తొక్కేసిన నేత జగన్. కనీసం వారిని పరామర్శించేందుకు కూడా వెళ్లలేదు. కానీ కందుకూరు దుర్ఘటన జరిగినప్పుడు చంద్రబాబు ప్రతి ఇంటికీ వెళ్లి క్షమాపణ చెప్పారు. మనకి, వాళ్లకి ఇదే తేడా" అని లోకేశ్ పేర్కొన్నారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే ఆలోచించి, ప్రజలతో మమేకమై పనిచేయాలని ఆయన కేడర్‌కు సూచించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కార్యకర్త ఇంటింటికీ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

వివరాలు 2లో..

## నెల్లూరు రొట్టెల పండుగలో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్...



- నెల్లూరులోని ప్రఖ్యాత బారాషహీద్ దర్గాను సందర్శించిన మంత్రి నారా లోకేశ్
- మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే రొట్టెల పండుగలో పాల్గొన్న మంత్రి
- దర్గాలోని 12 మంది అమరవీరుల సమాధులపై చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు
- స్వర్ణాల చెరువులో 'ఆరోగ్యం' రొట్టెను స్వీకరించిన లోకేశ్
- పండుగ నిర్వహణకు కూటమి ప్రభుత్వం రూ.10 కోట్లు ఖర్చు చేసిందని వెల్లడి
- ఆర్థిక ఇబ్బందులున్నా ఈ వేడుకకు ప్రాధాన్యం ఇచ్చామని స్పష్టం

వివరాలు 2లో..

## భారత్ లో మైనారిటీలు బందీలుగా బతుకుతున్నారు



- మైనార్టీలకు అధిక ప్రయోజనాలంటూ కేంద్ర మంత్రి రిజిజు వ్యాఖ్యలు
- మేం బందీలుగా బతుకుతున్నామంటూ తీవ్రంగా స్పందించిన అసదుద్దీన్
- మూకదాడులు, బుల్డోజర్ల కూల్చివేతలపై ఘాటు ప్రశ్నలు
- ముస్లిం విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల రద్దును ప్రస్తావించిన ఒవైసీ
- రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నారని మంత్రికి గుర్తుచేసిన ఎంపీ
- వక్ఫ్ బోర్డు సవరణ చట్టంపై తీవ్ర విమర్శలు

వివరాలు 2లో..

## వల్లభనేని వంశీకి అస్వస్థత... ప్రైవేటు ఆసుపత్రికి తరలింపు



- వంశీకి శ్వాస సంబంధిత సమస్యలు
- విజయవాడలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించిన కుటుంబ సభ్యులు
- కోలుకునేంత వరకు వైద్యుల పర్యవేక్షణలో ఉండనున్నట్టు సమాచారం

**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ నేత, గన్నవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను కుటుంబ సభ్యులు విజయవాడలోని ఓ ప్రైవే ట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

వివరాలు 2లో..

## ఏపీలో సచివాలయాల్లోనే వారసత్వ ఆస్తుల రిజిస్ట్రేషన్.. త్వరలో అమలులోకి!

- తహసీల్దార్ ఆఫీసుల చుట్టూ తిరగకుండానే భూమి రిజిస్ట్రేషన్!
- సీఎం చంద్రబాబు ఆదేశాలు.. సచివాలయాల్లో వారసత్వ భూముల రిజిస్ట్రేషన్‌కు గ్రీన్ సిగ్నల్
- రూ.10 లక్షల లోపు ఆస్తికి రూ.100, ఆపైతే రూ.1000 రుసుము
- రిజిస్ట్రేషన్‌తో పాటే ఆటోమేటిక్ మ్యుటేషన్, ఈ-పాస్‌బుక్ జారీ



వివరాలు 2లో..

## అసెంబ్లీకి రాలేని జగన్ ప్రతిపక్షానికి కూడా పనికిరారు

- జగన్ కేసుల విచారణను వేగవంతం చేయాలని దేవినేని ఉమా డిమాండ్
- బెయిల్ పై ఉంటూ చట్టబద్ధ సంస్థలను బెదిరిస్తున్నారని ఆరోపణ
- 11 సీట్లు వచ్చినా వైసీపీ నేతలు బుద్ధి మార్చుకోవడం లేదని మండిపాటు



**పెన్ పవర్ డెస్క్:**మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అసెంబ్లీకి రాలేని జగన్ ఒక పిరికిపందని, ఆయన ప్రతిపక్ష నేతగా కూడా కొనసాగేందుకు అనర్హుడని ఎద్దేవా చేశారు. అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

వివరాలు 2లో..

## కేసులకు భయపడేది లేదు... జగన్ జెండా వదిలేది లేదు

- సత్తెనపల్లి పోలీసుల విచారణకు హాజరైన పేర్ని నాని
- అధికార పార్టీ ఒత్తిడితోనే తనపై తప్పుడు కేసులు పెట్టారని ఆరోపణ
- పోలీసులు అమాయకులు, బదిలీలకు భయపడుతున్నారని వెల్లడి
- రాష్ట్రంలో సైకో, నరకాసుర పాలన అంటూ తీవ్ర విమర్శలు

**పెన్ పవర్ డెస్క్:**"ఎన్ని కేసులు పెట్టినా, ఎన్నిసార్లు విచారణకు పిలిచినా భయపడేది లేదు. జగన్ జెండాను వదిలే ప్రసక్తే లేదు" అంటూ మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత పేర్ని నాని అధికార కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. తనపై నమోదైన కేసు



వివరాలు 2లో..

## పవన్ ను హీరోగా చూడటం కాపుల ఖర్మ



- రంగా, ముద్రగడలాంటి వారే కాపులకు నిజమైన హీరోలు అన్న జక్కంపూడి
- చంద్రబాబును సీఎం చేయడానికే పవన్ పార్టీ పెట్టారా? అని ప్రశ్న
- చంద్రబాబు ఎప్పుడు సీఎం అయినా మహిళలు, రైతులు మోసపోవడం ఖాయమన్న బొత్స

వివరాలు 2లో..

## టెక్నాలజీతో జీరో క్రైమ్ రేట్ సాధించాలి

- రియల్ టైమ్ గవర్నెన్స్ పై సీఎం చంద్రబాబు సమీక్ష
- క్రైమ్ హాట్ స్పాట్స్‌పై సీసీ కెమెరాలతో నిరంతర నిఘా
- ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ
- పిడుగులు పడే ప్రదేశంలో ముందుగానే సైరన్ హెచ్చరికలు

**పెన్ పవర్ డెస్క్:**టెక్నాలజీని వినియోగించుకుని జీరో క్రైమ్ రేట్ స్టేట్ గా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. సాంకేతికత వినియోగించుకుని శాంతి భద్రతల పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ ను ఓ మోడల్ రాష్ట్రంగా మార్చాలని స్పష్టం చేశారు. సోమవారం నాడు ఏపీ సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్‌పై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీసీ కెమెరాలతో క్రైమ్ హాట్ స్పాట్లపై నిరంతరం

వివరాలు 2లో..



## దలైలామాకు 'భారతరత్న' ఇవ్వాలి... కేంద్రానికి అఖిలపక్ష ఎంపీల లేఖ

- దలైలామాకు 'భారతరత్న' ఇవ్వాలని ఎంపీల ఫోరమ్ తీర్మానం
- పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి
- వివిధ పార్టీల ఎంపీలతో కూడిన బృందం ఈ మేరకు సంతకాల సేకరణ ప్రారంభించింది
- టిబెట్ ఆధ్యాత్మిక వారసత్వంలో చైనా జోక్యాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన ఎంపీలు
- టిబెటన్ శరణార్థుల నివాస ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని సూచన



**పెన్ పవర్ డెస్క్:**టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామాకు దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న'ను ప్రదానం చేయాలని పలు పార్టీలకు చెందిన ఎంపీలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో ప్రసంగించేందుకు ఆయనకు అవకాశం కల్పించాలని

వివరాలు 2లో..

## ఈ విషయంలో కేంద్రం నిస్సహాయ స్థితిలో ఉంది



- జస్టిస్ యశ్వంత్ వర్మ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేయలేకపోతున్నామన్న ఉపరాష్ట్రపతి
- మూడు దశాబ్దాల నాటి సుప్రీంకోర్టు తీర్పే ఇందుకు కారణమని వెల్లడి
- జడ్జి అధికారిక నివాసంలో భారీగా నగదు దొరకడం ఘోరమైన నేరమని వ్యాఖ్య
- న్యాయమూర్తులను కాపాడాలి కానీ, ఇలాంటి ఘటనలు ఆందోళనకరం అన్న ధన్‌ఖడ్
- కేరళ పర్యటనలో భాగంగా న్యాయ విద్యార్థులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు

**పెన్ పవర్ డెస్క్:**జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో భారీగా నగదు దొరికిన కేసులో ప్రభుత్వం ఎఫ్ఐఆర్ నమోదు చేయలేని నిస్సహాయ స్థితిలో ఉందని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాల క్రితం సుప్రీంకోర్టు ఇచ్చిన ఓ తీర్పు కారణంగా న్యాయవ్యవస్థ అనుమతి లేకుండా న్యాయమూర్తిపై కేసు నమోదు చేయడానికి వీల్లేకుండా పోయిందని ఆయన అన్నారు.సోమవారం కేరళ పర్యటనలో

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ఉప ఎన్నిక పరీక్ష

తెలంగాణ కాంగ్రెస్ కు నిజంగా ఇది అగ్ని పరీక్ష. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కాంగ్రెస్ కు అనివార్యంగా ఉండాలి. లేకపోతే పార్టీ నాయకత్వంపై అసంతృప్తులు మరింత పెరుగుతాయి. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక ఆరు నెలల్లోనే జరుగుతుంది. మాగంటి గోపీనాథ్ మరణంతో ఉప ఎన్నిక అనివార్యమయింది. అయితే గతంలో సిట్టింగ్ శాసనసభ్యుడు మరణిస్తే ఉప ఎన్నికలో ఏకగ్రీవం కావడం సంప్రదాయంగా వస్తుంది. కానీ కంటోన్మెంట్ ఉప ఎన్నిక తర్వాత అది తెలంగాణలో కనిపించడ లేదు. 2023లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఉప ఎన్నిక ఏకగ్రీవం కాలేదు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ లు పోటీ చేశాయి. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గణేశ్ విజయం సాధించారు.

**అన్ని పార్టీలూ...**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనూ మూడు పార్టీలూ పోటీ చేయడం ఖాయంగా కనిపిస్తుంది. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం కాబట్టి ఎటూ ఆ పార్టీ తమ అభ్యర్థిని బరిలో దింపుతుంది. అలాగే బీజేపీ కూడా ఖచ్చితంగా తన పార్టీ నుంచి అభ్యర్థిని పోటీకి దింపుతుంది. ఇక కాంగ్రెస్ కూడా అధికారంలో ఉండటంతో ఖచ్చితంగా తన అభ్యర్థిని గెలిపించుకునే దిశగా ప్రయత్నిస్తుంది. అయితే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సంపన్నులు ఎక్కువగా ఉన్నట్లే పేద, మధ్య తరగతి ప్రజలు కూడా ఎక్కువగా ఉన్నారు. అందుకే ఈ నియోజకవర్గంలో గెలుపోటములను అంచనా వేయలేం. ఎందుకంటే రాష్ట్రంలో పరిస్థితులను బట్టి ఈ నియోజకవర్గ ప్రజలు వెళ్లే అవకాశాలున్నాయి.

**మైనారిటీలూ ఎక్కువే...**

జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో మైనారిటీల సంఖ్య కూడా ఎక్కువగా ఉంది. ఇక్కడ మైనారిటీ వర్గాలే కాకుండా ఉన్నతస్థాయి వర్గాల ప్రజలు కూడా అధికంగానే ఉండటం, కమ్మ, రెడ్డి సామాజికవర్గాలతో పాటు మిగిలిన కులాల వారు కూడా అధికంగా ఉండటంతో కాంగ్రెస్ తమకుకు అనుకూలం ఉంటుందని భావిస్తున్నారు. మరొక వైపు ప్రస్తుతం ఎంఐఎం కాంగ్రెస్ కు పరోక్షంగా మిత్రపక్షంగా ఉంది. ఎంఐఎం సహకారం కనుక కాంగ్రెస్ నేరుగా తీసుకుంటే ఇక్కడ గెలుపు కాంగ్రెస్ కు నల్లేరు మీద నడకే అవుతుంది. అదే సమయంలో ఎంఐఎం కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకునే వీలుంది. ఎంఐఎం గత ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ కు మద్దతుదారుగా ఉండటంతో ఆ ఓట్లు బీఆర్ఎస్ కు పోలయ్యాయి. ఇప్పుడు కాంగ్రెస్ కు సపోర్టుగా ఉండటంతో ఏం జరుగుతుందన్నది ఆసక్తికరంగా మారింది.

**పనితీరును బేరీజు వేసుకునేందుకు...**

బీజేపీని కూడా తక్కువగా అంచనా వేయడానికి లేదు. మోదీ ప్రభావంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కొంత పట్టు సంపాదించుకుంది. ఈ నేపథ్యంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఖచ్చితంగా జూబ్లీహిల్స్ గెలవాలని ఆదేశించి వెళ్లారు. అదే సమయంలో ప్రభుత్వ రెండేళ్ల పాలనకు ఇది రెఫరండంగా కూడా పార్టీ హైకమాండ్ చూసే అవకాశముంది. సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ పనితీరును జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలతో బేరీజు వేసుకునేందుకు పార్టీ అధినాయకత్వానికి ఒక అవకాశం దొరుకుతుంది. అందుకే రాష్ట్ర నాయకత్వానికి అంటే ఇటు పీసీసీ చీఫ్, అటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక ఒకసవాల్ అని చెప్పక తప్పదు.

# వల్లభనేని వంశీకి అస్వస్థత... ప్రైవేటు ఆసుపత్రికి తరలింపు

- మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. వంశీకి శ్వాస తీసుకోవడంలో తీవ్రమైన ఇబ్బంది తలెత్తడంతో, కుటుంబ సభ్యులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఆసుపత్రిలో చేర్పించారు. సమాచారం అందుకున్న వెంటనే వైద్యులు ఆయనకు అత్యవసర సేవలు అందించారు.ప్రస్తుతం వల్లభనేని వంశీ ఆరోగ్యాన్ని ఓ ప్రత్యేక వైద్య బృందం నిశితంగా పర్యవేక్షిస్తోంది. ఆయన ఆరోగ్య పరిస్థితి స్థిరంగానే ఉన్నప్పటికీ, మరికొన్ని రోజుల పాటు ఆసుపత్రిలోనే ఉంచి చికిత్స అందించాలని వైద్యులు సూచించినట్లు తెలుస్తోంది. పూర్తిస్థాయిలో కోలుకునే వరకు ఆయన వైద్యుల పర్యవేక్షణలోనే ఉండనున్నారని సమాచారం.

## ఈ విషయంలో కేంద్రం నిస్సహాయ స్థితిలో ఉంది

- మొదటి పేజీ తరువాయి

భాగంగా కొచ్చిలోని నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ అడ్వాన్స్‌డ్ లీగల్ స్టడీస్ (%చీఖూూూ%) విద్యార్థులు, అధ్యాపకులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జస్టిస్ వర్మ కేసును ప్రస్తావిస్తూ, ఓ హైకోర్టు న్యాయమూర్తి అధికారిక నివాసంలో అంత పెద్ద మొత్తంలో నగదు దొరకడం 'ఘోరమైన నేరం' అని అభివర్ణించారు. "ఆ డబ్బు ఎక్కడిది? దాని మూలాలేంటి? ఒక న్యాయమూర్తి ఇంటికి అది ఎలా చేరింది?" అని ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు. ఈ ఘటనలో పలు చట్టపరమైన నిబంధనలను ఉల్లంఘించినట్లు స్పష్టంగా కనిపిస్తోందని, దీనిపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదవుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు."కేంద్ర ప్రభుత్వం చేతులు కట్టేసినట్లుగా ఉంది. 90వ దశకంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఓ తీర్పు కారణంగా మేం ఎఫ్ఐఆర్ నమోదు చేయలేకపోతున్నాం. నేను న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యాన్ని, న్యాయమూర్తుల రక్షణను గట్టిగా సమర్థిస్తాను. అనవసరమైన వ్యాజ్యాల నుంచి వారిని కాపాడాలి. కానీ ఇలాంటి తీవ్రమైన ఘటనలు జరిగినప్పుడు మౌనంగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది," అని ధన్‌ఖడ్ అన్నారు. మార్చి 14, 15 తేదీల మధ్య రాత్రి న్యాయవ్యవస్థకు ఒక చీకటి రాత్రి అని ఆయన వ్యాఖ్యానించారు.గతంలో జస్టిస్ వర్మ ఢిల్లీ నివాసంలో అగ్నిప్రమాదం జరిగినప్పుడు, బయట ఉన్న ఓ గదిలో కాలిపోయిన నోట్ల కట్టల సంచులు బయటపడిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై సుప్రీంకోర్టు నియమించిన కమిటీ విచారణ జరుపుతోంది. రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో జస్టిస్ వర్మపై అభిశంసన తీర్మానం తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు గతంలోనే పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు సూచించారు.

# నెల్లూరు రొట్టెల పండుగలో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్...

రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ నెల్లూరులో జరిగిన ప్రఖ్యాత రొట్టెల పండుగలో పాల్గొన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ వేడుకల కోసం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, కూటమి ప్రభుత్వం రూ.10 కోట్లు ఖర్చు చేసిందని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. సోమవారం నెల్లూరు నగరంలోని బారాషహీద్ దర్గాను లోకేశ్ సందర్శించారు. అక్కడ ఆయనకు ముస్లిం మత పెద్దలు ఘనంగా స్వాగతం పలికి, గలఫ్‌తో సత్కరించారు. అనంతరం, మహ్మద్ ప్రవక్త అనుచరులైన 12 మంది అమరవీరుల చిహ్నాలపై ఆయన చాదర్‌ను కప్పి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఆ తర్వాత, పండుగలో ప్రధాన ఘట్టమైన రొట్టెల మార్పిడి కార్యక్రమంలో భాగంగా లోకేశ్ స్వర్ణాల చెరువు వద్దకు చేరుకున్నారు. అక్కడ భక్తులతో కలిసి 'ఆరోగ్యం' రొట్టెను స్వీకరించారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ఈ పర్యటనకు సంబంధించిన వివరాలను, ఫొటోలను మంత్రి నారా లోకేశ్ తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు. ప్రభుత్వం ఈ పండుగకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తన ప్రకటన ద్వారా స్పష్టం చేశారు.

# ఏపీలో సచివాలయాల్లోనే వారసత్వ ఆస్తుల రిజిస్ట్రేషన్.. త్వరలో అమలులోకి!

ఆంధ్రప్రదేశ్‌లో వారసత్వంగా సంక్రమించిన భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం వారసులు తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా తమ గ్రామ/వార్డు సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు కల్పించనుంది. ఈ మేరకు ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జరిపిన సమీక్షా సమావేశంలో ఆదేశాలు జారీ చేశారు.అంతేకాదు, రిజిస్ట్రేషన్ కింద నామమాత్రపు ఫీజు వసూలు చేయాలని నిర్ణయించారు. మార్కెట్ విలువ ప్రకారం ఆస్తి విలువ రూ.10 లక్షల లోపు ఉంటే కేవలం రూ.100, అంతకు మించి ఉంటే రూ.1000 స్టాంపు డ్యూటీగా చెల్లిస్తే సరిపోతుంది. యజమాని మరణ ధ్రువీకరణ పత్రం, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌తో పాటు వారసులందరూ ఏకాభిప్రాయంతో రాతపూర్వకంగా వస్తే, సచివాలయాల్లోని డిజిటల్ అసిస్టెంట్లు ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేస్తారు.గతంలో తహసీల్దార్ కార్యాలయాల్లో మ్యుటేషన్ల కోసం దరఖాస్తు చేసుకుంటే తీవ్ర జాప్యం జరుగుతోందని, సిబ్బంది పదేపదే తిప్పిస్తున్నారని ప్రభుత్వానికి వేల సంఖ్యలో ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో, ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయగానే భూ రికార్డుల్లో వివరాల నమోదు (మ్యుటేషన్) ఆటోమేటిక్‌గా జరిగిపోతుంది. దీంతో పాటు వారసులకు ఈ-పాస్‌బుక్ కూడా జారీ చేస్తారు.

ఈ విధానం అమలులోకి రావడానికి మరో రెండు, మూడు నెలల సమయం పట్టే అవకాశం ఉంది. రెవెన్యూ శాఖ మార్గదర్శకాలు విడుదల చేశాక, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ దీనిని అమలు చేస్తుంది. స్థానిక సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పర్యవేక్షణలో ఈ ప్రక్రియ పారదర్శకంగా జరగనుంది. కేవలం వారసత్వ ఆస్తులకు మాత్రమే ఈ విధానం వర్తిస్తుందని, ఇతర రిజిస్ట్రేషన్లు యథావిధిగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే జరుగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

# పవన్ ను హీరోగా చూడటం కాపుల ఖర్మ

జనసేన అధినేత, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్‌పై వైసీపీ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యంగా జక్కంపూడి రాజా... పవన్‌ను లక్ష్యంగా చేసుకుని సంచలన వ్యాఖ్యలు చేశారు. సినిమాలో నాలుగు స్టెప్పులు వేసి మైక్ పట్టుకున్నంత మాత్రాన హీరో అయిపోరని, అలాంటి వ్యక్తిని హీరోగా చూడటం కాపుల ఖర్మ అని ఘాటుగా విమర్శించారు. పిఠాపురంలో వంగా గీత అధ్యక్షతన జరిగిన వైసీపీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు.పవన్ కల్యాణ్ తనను తాను ముఖ్యమంత్రి చేసుకోవడానికి పార్టీ పెట్టారా లేక చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడానికి పెట్టారా అని కాపు యువత ప్రశ్నించుకోవాలని జక్కంపూడి రాజా అన్నారు. వంగవీటి మోహన రంగా, ముద్రగడ పద్మనాభం వంటి వారే కాపులకు నిజమైన హీరోలని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత పవన్ ఎన్నిసార్లు పిఠాపురం వచ్చారని, ఇక్కడి ప్రజల సమస్యలను పట్టించుకున్నారా అని నిలదీశారు. రాజకీయంగా జన్మనిచ్చిన పిఠాపురంలోనే పవన్ రాజకీయంగా అంతం అవుతారని జోస్యం చెప్పారు.

ఈ సమావేశంలో పాల్గొన్న వైసీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా మహిళలు, రైతులు మోసపోవడం ఖాయమని ఆరోపించారు. మాయమాటలు చెప్పేవారిని మోసగాళ్లు అనడంలో తప్పేలేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తామనడం దారుణమని అన్నారు. "బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ" అనే నినాదంతో ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.మాజీ మంత్రి దాడిశెట్టి రాజా మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వీధికో రెండు బెల్టు షాపులు పెట్టారని, గంజాయి వ్యాపారంతో యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నారని విమర్శించారు. మరో నేత తోట నరసింహం మాట్లాడుతూ, పిఠాపురంలోనే కూటమిలో కుర్చీలు, జెండాలతో కొట్టుకునే స్థాయికి విభేదాలు వచ్చాయని ఎద్దేవా చేశారు.

# కేసులకు భయపడేది లేదు... జగన్ జెండా వదిలేది లేదు

విచారణలో భాగంగా సోమవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణ పోలీస్ స్టేషన్‌కు హాజరైన పేర్ని నాని... విచారణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

**అధికార పార్టీ ఒత్తిడితోనే కేసులు..!**

ఖ"గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెంటపాళ్ల గ్రామంలో పర్యటించినప్పుడు నేను కూడా ఆయన వెంట ఉన్నాను. కేవలం మూడు కార్లలో వెళ్లిన వంద మందిలో ఒకడినైన నాపై ఏకంగా 11 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఇది కచ్చితంగా ప్రభుత్వ కక్ష సాధింపు చర్యల్లో భాగమే," అని పేర్ని నాని ఆరోపించారు. ఈ కేసులో సత్తెనపల్లి పోలీసుల తప్పేమీ లేదని, వారు కేవలం పైనుంచి వచ్చిన ఆదేశాలను పాటిస్తున్నారని అన్నారు. "అధికార పార్టీ నేతలు చెప్పినట్టు వినకపోతే బదిలీలు చేస్తామని, సస్పెండ్ చేస్తామని పోలీసులను భయపెడుతున్నారు. ఆ ఒత్తిడితోనే వారు అమాయకులపై కేసులు పెట్టాల్సి వస్తోంది" అని నాని వ్యాఖ్యానించారు.

**రాష్ట్రంలో సైకో, నరకాసుర పాలన!**

రాష్ట్రంలో ప్రజాస్వామ్యబద్ధమైన పాలన సాగడం లేదని, సైకో, నరకాసుర పాలన నడుస్తోందని పేర్ని నాని తీవ్రంగా ధ్వజమెత్తారు. "ప్రతిపక్ష నేతల గొంతు నొక్కాలనే దురుద్దేశంతోనే ఇలాంటి తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. నన్ను మహా అయితే బందరు నుంచి సత్తెనపల్లికి తిప్పుతారు, అంతకుమించి ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదు. ఇలాంటి బెదిరింపులకు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఎవరూ భయపడరు" అని స్పష్టం చేశారు.

# టెక్నాలజీతో జీరో క్రైమ్ రేట్ సాధించాలి

- మొదటి పేజీ తరువాయి

నిఘా పెట్టి నేరాల నియంత్రణ చేయాలన్నారు. దీంతో పాటు ప్రైవేటు సీసీ కెమెరాల ఫుటేజి వ్యవహారంలోనూ నిబంధనలు మార్చేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. నేరాల నియంత్రణకు ప్రైవేటు కెమెరాలను కూడా వినియోగించుకునేలా చూడాలని స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారి విషయంలో టెక్నాలజీని మరింతగా ఉపయోగించుకోవాలన్నారు. కొందరు తెలివిగా నేరాలు చేసి.. దాన్ని ప్రభుత్వంపై నెడుతున్నారని.. పోలీసులకు సహకరించని వ్యక్తులు, నేతల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు. ఇలాంటి వారి కోసం పబ్లిక్ సేఫ్టీ యాక్టు కింద వారి వద్ద నుంచి డేటాను తీసుకునేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఆయా నేరాలకు బాధ్యులుగా చేసే అంశంపైనా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

ప్రజా భద్రత కోసం.. నేరాల కట్టడి కోసం.. దర్యాప్తు నిమిత్తం.. షాపింగ్ మాల్స్, థియేటర్లు, హోటళ్ల వద్ద ఉండే సీసీ కెమెరాల్లోని ఫుటేజీని సేకరించే వంటి వాటి విషయాల్లోనూ పబ్లిక్ సేఫ్టీ యాక్టును వర్తింప చేయాలన్నారు. మరోవైపు వివిధ రంగాల్లో డ్రోన్లు, సీసీ కెమెరాల వినియోగం పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ పురోగతిపైనా అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ**

వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన రికార్డులు, డేటా భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీని వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం రెవెన్యూ రికార్డులను కూడా పూర్తి స్థాయి ప్రక్షాళన చేసి నూతన సాంకేతికతనే వినియోగించి భద్రంగా ఉండేలా చూడాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమాచారం డేటా లేక్ ద్వారా సమన్వయం చేయాలని సీఎం స్పష్టం చేశారు. మరోవైపు 517 పౌరసేవల్ని వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందిస్తున్నట్టు అధికారులు వివరించారు. అయితే అందిస్తున్న సేవలన్నీ యూజర్ ఫ్రెండ్లీగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

పిడుగులు పడే ప్రాంతాల్లో విలువైన ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పనిచేయాలని.. ముందస్తు హెచ్చరికల వ్యవస్థ సమర్థంగా పనిచేసేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ముందుగానే ఆయా ప్రాంతాల్లో సైరన్ మోగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భూగర్భ జలాల పర్యవేక్షణకు ఫీజియో మీటర్లు, సెన్సార్లు త్వరితగతిన పునరుద్ధరించాలని అన్నారు. రిజర్వాయర్లలో ప్రస్తుతం ఉన్న నీరెంత, ఎంతమేర ప్రవాహాలు వస్తున్నాయి. సముద్రంలోకి విడుదల చేస్తున్న నీరెంత లాంటి వివరాలు నమోదు చేయాలన్నారు. రిజర్వాయర్లలో వచ్చే ప్రవాహాలకు సంబంధించిన వివరాలను రియల్ టైమ్ లో పర్యవేక్షిస్తే వరద నిర్వహణ చేయొచ్చన్నారు. ప్రస్తుతం వస్తున్న ప్రవాహాలతో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లనూ పూర్తి సామర్థ్యంతో నింపుతున్నట్టు సీఎం స్పష్టం చేశారు. మరోవైపు సముద్ర తీరప్రాంతాల్లో అలల ఉధృతి, చేపల వేటకు అవకాశం ఉన్న ప్రాంతాలపై ఇన్ కాయిస్ సంస్థ ఇచ్చే వివరాలను మత్స్యకారులకు, తీరప్రాంతాల్లోని వారికి అందేలా చూడాలని స్పష్టం చేశారు.

**ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాల రూపకల్పన**

ప్రతీ ప్రభుత్వ శాఖ తమ దగ్గర ఉన్న లబ్దిదారుల డేటా సహా ఇతర వివరాలను ఆర్టీజీఎస్ తో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వ్యత్యాసం ఉంటే తక్షణం ఆర్టీజీఎస్ కు తెలిపి డేటాను సవరించుకోవాలని స్పష్టం చేశారు. 2029 నాటికి పేదరిక రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అందుకు తగినట్టుగా సంక్షేమ పథకాల రూపకల్పన జరగాలని ముఖ్యమంత్రి అన్నారు. పేదరిక నిర్మూలన కోసం చివరి వ్యక్తి వరకూ చేయూత అందించటమే కూటమి ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. పీ4లో భాగంగా బంగారు కుటుంబం- మార్గదర్శి అనుసంధాన ప్రక్రియ నిరంతరం కొనసాగాలని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నిర్వహించిన ఈ సమీక్షకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు

# అసెంబ్లీకి రాలేని జగన్ ప్రతిపక్షానికి కూడా పనికిరారు

- మొదటి పేజీ తరువాయి

బెయిల్‌పై బయట ఉన్న జగన్, చట్టాలను కాపాడే వ్యవస్థలనే బెదిరించేలా వ్యవహరించడం దారుణమని దేవినేని ఉమ అన్నారు. ప్రజాస్వామ్యం, న్యాయస్థానాలంటే ఆయనకు ఏమాత్రం గౌరవం లేదని విమర్శించారు. జగన్‌పై ఉన్న కేసుల విచారణను పోలీసు, న్యాయవ్యవస్థలు ఒక సవాలుగా స్వీకరించి, త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు. వైఎస్ హయాంలో పెట్టిన కేసుల కోసం తాను ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్నానని గుర్తుచేశారు.

గత ఐదేళ్లలో జగన్ చేయలేని అభివృద్ధిని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఏడాది కాలంలోనే చేసి చూపించారని ఉమ స్పష్టం చేశారు. "ఒక్క ఛాన్స్" అని అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని నాశనం చేశారని, ఇప్పుడు మళ్లీ సింగయ్య శవం లాంటి ఘటనలతో కుయుక్తులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా వైసీపీ నేతల బుద్ధి మారడం లేదని, ఇంకా కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి కుతంత్రాలు మానుకోకపోతే ప్రజలే వైసీపీని తరిమి తరిమి కొడతారని దేవినేని ఉమ హెచ్చరించారు.

## టీడీపీలో కష్టపడేవారికే పదవులు.. రాజీపడే ప్రసక్తే లేదు

- మొదటి పేజీ తరువాయి

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నామని, త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఈ ఏడాదిలోనే నిరుద్యోగ భృతి అందిస్తామని ప్రకటించారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులను భర్తీ చేస్తున్నామని, మిగిలిన ఉద్యోగాలను కూడా పద్ధతి ప్రకారం భర్తీ చేస్తామని లోకేశ్ భరోసా ఇచ్చారు.ఈ సమావేశంలో మంత్రులు పొంగూరు నారాయణ, ఎన్ఎండీ ఫరూక్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, పలువురు ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# భారత్ లో మైనారిటీలు బందీలుగా బతుకుతున్నారు

దేశంలో మైనార్టీలు పౌరులుగా కాకుండా బందీలుగా బతుకుతున్నారంటూ ఏఐఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. భారతదేశంలో మెజారిటీ వర్గాల కంటే మైనార్టీలకే ఎక్కువ ప్రయోజనాలు, రక్షణ లభిస్తోందంటూ కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలపై ఆయన సోమవారం ఘాటుగా స్పందించారు. రిజిజు వ్యాఖ్యలు వాస్తవాలను వక్రీకరించేలా ఉన్నాయని, ముస్లింలు ఎదుర్కొంటున్న వివక్షను ఆయన విస్మరించారని మండిపడ్డారు. ఎక్స్ వేదికగా అసదుద్దీన్ ఒవైసీ సుదీర్ఘ పోస్టులో తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. "భారతదేశంలో మైనార్టీలు రెండో తరగతి పౌరులుగా కూడా లేరు. మేమిప్పుడు బందీలం" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి చెబుతున్న ప్రయోజనాలు ఏమిటో చెప్పాలని ఒవైసీ నిలదీశారు. "ప్రతిరోజూ పాకిస్థానీ, బంగ్లాదేశీ, జిహాదీ అంటూ పిలిపించుకోవడం ప్రయోజనమా? మూకదాడుల్లో ప్రాణాలు కోల్పోవడమే రక్షణా? మా ఇళ్లు, మసీదులను చట్టవిరుద్ధంగా కూల్చివేయడాన్ని చూస్తూ ఉండటం ప్రత్యేక హక్కా? సాక్షాత్తు ప్రధానమంత్రి నుంచి విద్వేష ప్రసంగాలను ఎదుర్కోవడం గౌరవమా?" అని ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు.రిజిజు ఒక చక్రవర్తిలా కాకుండా, రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తిలా మాట్లాడాలని ఒవైసీ హితవు పలికారు. "మైనార్టీల హక్కులు ప్రాథమిక హక్కులే కానీ, ఎవరూ ఇస్తున్న భిక్ష కాదు" అని ఆయన స్పష్టం చేశారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని ప్రస్తావిస్తూ, హిందూ ఎండోమెంట్ బోర్డులలో ముస్లింలు సభ్యులుగా ఉండలేరని, కానీ వక్ఫ్ బోర్డులలో ముస్లిమేతరులు సభ్యులుగా చేరి మెజారిటీ సాధించేలా చట్టం చేశారని విమర్శించారు.ప్రభుత్వ విధానాల వల్ల ముస్లిం విద్యార్థులు నష్టపోతున్నారని ఒవైసీ ఆరోపించారు. మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్, ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను రద్దు చేయడాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారమే ఉన్నత విద్యలో ముస్లింల సంఖ్య గణనీయంగా పడిపోయిందని తెలిపారు. భారతీయ ముస్లింల పిల్లలు వారి తల్లిదండ్రుల కంటే అధ్వాన్న స్థితిలో ఉన్నారని, తరతరాల అభివృద్ధి తిరోగమనంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము మెజారిటీ వర్గాల కన్నా ఎక్కువ ఏమీ కోరడం లేదని, రాజ్యాంగం హామీ ఇచ్చిన సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని మాత్రమే డిమాండ్ చేస్తున్నామని ఒవైసీ స్పష్టం చేశారు.

## దలైలామాకు 'భారతరత్న' ఇవ్వాలి... కేంద్రానికి అఖిలపక్ష ఎంపీల లేఖ

- మొదటి పేజీ తరువాయి

డిమాండ్ చేశారు. వివిధ పార్టీల ఎంపీలతో కూడిన 'అఖిలపక్ష భారత పార్లమెంటరీ ఫోరమ్ ఫర్ టిబెట్' ఇటీవల నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు కీలక తీర్మానాలు చేసింది. బీజేడీ రాజ్యసభ ఎంపీ సుజీత్ కుమార్ నేతృత్వంలోని ఈ ఫోరమ్‌లో బీజేపీ, జేడీ(యూ) వంటి పార్టీల ఎంపీలు సభ్యులుగా ఉన్నారు. దలైలామాకు 'భారతరత్న' ఇవ్వాలన్న డిమాండ్‌కు మద్దతుగా సంతకాల

సేకరణ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించినట్లు ఫోరమ్ కన్వీనర్ సుజీత్ కుమార్ తెలిపారు.టిబెట్ ఆధ్యాత్మిక వారసత్వ ఎంపిక విషయంలో చైనా జోక్యాన్ని ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకించారు. 14వ దలైలామా వారసుడిని ఎన్నుకునే హక్కు కేవలం టిబెట్ ప్రజలకు మాత్రమే ఉందని వారు స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు భారీ ర్యాలీ నిర్వహించాలని అరుణాచల్ ప్రదేశ్ ఎంపీ తాపిర్ గావో సూచించారు.ఇటీవల అమెరికా కాంగ్రెస్ టిబెట్‌కు అనుకూలంగా ఆమోదించిన బిల్లును ఈ ఫోరమ్ ప్రశంసించింది. మన దేశ పార్లమెంటులోనూ అలాంటి చట్టాన్ని తీసుకురావాలని సభ్యులు అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, దేశంలోని టిబెటన్ శరణార్థుల నివాస ప్రాంతాలను సందర్శించి, వారికి రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించేలా స్థానిక యంత్రాంగాలపై ఒత్తిడి తీసుకురావాలని ఎంపీలకు సూచించారు. ఈ పరిణామం చైనాతో దౌత్యపరమైన సంబంధాల విషయంలో భారత్‌కు మరోసారి సవాలుగా మారే అవకాశం ఉంది.

## తిరుమలలో టీటీడీ ఈవో విస్తృత తనిఖీలు






**తిరుమల పెన్ పవర్ జూలై 7 :** తిరుమలలో సోమవారం సాయంత్రం టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు విస్తృత తనిఖీలు నిర్వహించారు. శ్రీవారి పుష్కరిణి, బంగారు డాలర్ల విక్రయ కౌంటర్, అగరబత్తి, కొబ్బరికాయలు విక్రయ కౌంటర్లు, పబ్లికేషన్ స్టాళ్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. లడ్డూ కౌంటర్, పబ్లికేషన్ స్టాళ్లు, బంగారు డాలర్ల విక్రయ కేంద్రంలో జరుగుతున్న డిజిటల్ పేమెంట్స్‌ను ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా అన్ని ప్రాంతాల్లో డిజిటల్ పేమెంట్స్ సజావుగా సాగుతున్నప్పటికీ కొబ్బరికాయల కౌంటర్ వద్ద సిగ్నల్స్ సరిగ్గా లేకపోవడం కారణంగా డిజిటల్ పేమెంట్స్ చేసేందుకు భక్తులు ఇబ్బంది పడుతున్నట్లు గుర్తించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఉన్న మార్గాలను అన్వేషించి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఈవో ఆదేశించారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.


# పెన్ పవర్

వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా


## 'స్వర్ణ కడప' స్థాపన అందరి బాధ్యత..!

**రాష్ట్ర వెనుకబడిన తరగతులు, బలహీన వర్గాల సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత**

**ముఖ్యమంత్రి ఆలోచనా విధానాలకు అనుగుణంగా జిల్లా అభివృద్ధికి పాటుపడతాం**













**కడప, పెన్ పవర్ జూలై 7 :** స్వర్ణ కడప ఆవిష్కరణ బాధ్యత అందరిదీ అని, ఇందుకోసం ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, సామాజిక వేత్తలు ఐక్యంగా పనిచేయాలని రాష్ట్ర వెనుకబడిన తరగతులు, బలహీన వర్గాల సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో.. స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ డిస్ట్రిక్ట్ విజన్ యాక్షన్ ప్లాన్ చైర్మన్, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత అధ్యక్షతన జిల్లాలో "స్వర్ణాంధ్ర - పీ4 ఫౌండేషన్" అమలుపై జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత మాట్లాడుతూ... జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందాలన్నారు. అందుకు అనుగుణంగా.. అధికారులు క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. పారదర్శకత, అవినీతి రహిత పాలనే లక్ష్యంగా నడుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ప్రజలకు ఒక జవాబుదారీతనంతో సుపరిపాలన అందిస్తూ స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్య సాధనకు పి4 ఫౌండేషన్ ద్వారా "బంగారు కుటుంబం-మార్గదర్శి" విధానాన్ని మాలుచేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల కోసం ప్రభుత్వం పని చేస్తోందని.. జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం, ప్రజలకు పారదర్శక పాలనను అందించడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. భవిష్యత్తులో కూడా ముఖ్యమంత్రి ఆలోచనా విధానాన్ని అందుకుని స్వర్ణాంధ్ర 2047 విజన్ సాకారం దిశగా వైఎస్ఆర్ కడప జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేద్దామన్నారు.

రాష్ట్ర ప్రగతిని ఆకాంక్షించే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. స్వర్ణాంధ్ర ఏ2047 లక్ష్యంగా విజన్ రూపొందించారన్నారు. దీనిలో భాగంగా గ్రామాన్ని, మండలాన్ని, నియోజకవర్గాన్ని, జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని నిర్ణయించారన్నారు. పేదలను అన్ని విధాలా ఉన్నత స్థాయికి తీసుకచ్చేలా ధనికుల సాయం తీసుకునేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. పేదలను బంగారు కుటుంబాలుగా, ధనికులను మార్గదర్శకాలుగా గుర్తిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. కడపలో 70 వేల కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించామన్నారు. వారిని ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేసే బాధ్యత ఉద్యోగులు, ప్రజాప్రతినిధులదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆశయ సాధనకు ఐక్యంగా, సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. బంగారు కుటుంబాలకు అండగా నిలిచే మార్గదర్శులను గుర్తించాలన్నారు. రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా స్థాయిలో సక్రమంగా, విజయవంతంగా అమలు చేయడం అధికారుల బాధ్యత అన్నారు. ప్రభుత్వంలో భాగస్వాములైన జిల్లా కలెక్టర్ నుంచి అధికారులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు అందరూ జిల్లా అభివృద్ధిలో భాగస్వాములై... అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలన్నారు. ముఖ్యంగా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా పి4 ఫౌండేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "బెనగరు కుటుంబం- మార్గదర్శి" కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా మాలు చేయాలన్నారు.

సమాజంలో పేదరికాన్ని సమూలంగా తుడిచిపెట్టేందుకు సామాజిక వేత్తలు, విద్యావేత్తలు, ఉద్యోగులు, ఎన్ఆర్ఐ లు, వ్యాపారవేత్తలు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి పాటుపడాలన్నారు. పథకాల అమలు విషయంలో అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ వైఎస్ఆర్ కడప జిల్లా స్వర్ణాంధ్ర- 2047 కు జిల్లా లక్ష్యాన్ని చేరుకోవడానికి రానున్న ఐదేళ్లలో జిల్లాలో చేపట్టవలసిన అభివృద్ధిపై పక్కా ప్రణాళికతో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి సంవత్సరం 15% అభివృద్ధి రేటును పెంచుకుంటూ పోతే.. 2047 స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యాన్ని 100% సునాయాసంగా చేరుకోవచ్చని తెలియజేశారు. సమాజంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో.. రాష్ట్ర ప్రభుత్వం పి4 విధానాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ పి4 ఫౌండేషన్ ను ఒక సామాజిక బాధ్యతగా తీసుకుని.. జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రతి ఒక్క అధికారి, ప్రజాప్రతినిధి, సామాజిక వేత్త, విద్యార్థులు, వ్యాపార వేత్త ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. స్వర్ణ ఆంధ్ర ఏ2047 ఓ భాగంగా వైఎస్ఆర్ కడప జిల్లా 5 ఏళ్ళ (2024-29) విజన్ ప్రణాళికకు సంబంధించి వివరాలను తరువాయి 5లో..

## ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, పెన్ పవర్ జూలై 07 :** ప్రజల సమస్యలను వేగవంతంగా, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. కాల్ సెంటర్ ఫీడ్ బ్యాక్ ద్వారా సమస్యల పరిష్కారంపై ప్రజల అభిప్రాయాలు తీసుకుంటున్నారన్నారు.. ఇందుకు సంబంధించి కొన్ని మండలాల నుంచి ప్రజలు ఫిర్యాదులు చేశారన్నారు. ప్రజల నుండి సానుకూల స్పందన ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకుని సరిదిద్దుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అధికారులు ప్రజలతో బాగా మాట్లాడి, వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. పిజిఆర్ఎస్‌కు సంబంధించి రీఓపెన్ కేసుల మీద ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, కర్నూలు వద్ద 22, పత్తికొండ ఆర్డీఓ వద్ద 19, కర్నూలు ఆర్డీఓ వద్ద 15, ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 15 రీ ఓపెన్ కేసులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు...రీ సర్వే కు సంబంధించి కర్నూలు సర్వే డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే వద్ద రీ ఓపెన్ కేసులు అత్యధికంగా ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని సర్వే శాఖ ఏడిని ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని తరువాయి 5లో..

## శ్రీ కపిలేశ్వరాలయంలో వైభవంగా పవిత్రోత్సవాలు









**తిరుపతి పెన్ పవర్ జూలై 7 :** తిరుపతి శ్రీ కపిలేశ్వర స్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాలలో భాగంగా జూలై 07న సోమవారం ఉదయం నుండి శాస్త్రోక్తంగా కైంకర్యాలు నిర్వహించారు. ఉదయం సుప్రభాతం, అభిషేకం, అలంకారం, అర్చన, నివేదన చేపట్టారు. ఉదయం 9- 10 గంటల వరకు పంచమూర్తుల ఉచ్చవర్లకు స్నపన తిరుమంజనం, అలంకారం నిర్వహించారు. సాయంత్రం కలశ స్థాపనం, కలశ పూజ, అగ్ని కార్యం, హెూమం, లఘు పూర్ణాహూతి, గ్రంధి పవిత్ర ప్రతిష్ఠ నిర్వహిస్తారు. జూలై 08న ఉదయం గ్రంధి పవిత్ర సమర్పణ, సాయంత్రం యాగశాల పూజ, హెూమం చేపడతారు. జూలై 09న ఉదయం మహాపూర్ణాహుతి, కలశోద్వాసన, పవిత్ర సమర్పణ నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటలకు పంచమూర్తులైన శ్రీ కపిలేశ్వరస్వామి, శ్రీ కామాక్షి అమ్మవారు, శ్రీ విఘ్నేశ్వరస్వామి, శ్రీ సుబ్రమణ్య స్వామి, శ్రీ చండికేశ్వరస్వామివార్లు పుర వీధుల్లో విహరించి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం, అన్నదాత పథకం లబ్ధిదారులకు అందజేయండి

**డెంగ్యూ నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి**

**పి4 మార్గదర్శిగా జిల్లా అధికారులు నమోదు కావాలి**

**- జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి**



**నంద్యాల, పెన్ పవర్ జూలై, 07 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం, అన్నదాత సుఖీభవకు పథకాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు అందజేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, డెంగ్యూ, పి4 మార్గదర్శి-బంగారు కుటుంబాలపై అధికారులకు కలెక్టర్ సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.....రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తల్లికి వందనం రెండవ విడత జాబితాను ఈ నెల 10వ తేదిలోపు సిద్ధం చేయాలన్నారు. నూతంగా అంగన్వాడీ నుండి ఒకటవ తరగతి, ఐదవ తరగతి నుండి ఆరవ తరగతిలో నూతనంగా చేరిన విద్యార్థిని, కూడా జాబితాలో చేర్చి తల్లికి వందనం అందేలా చూడాలన్నారు. అందుకు తల్లి బ్యాంకు ఖాతా, ఆధార్ కు అనుసంధానం అయ్యిందో లేదో తనిఖీ చేసుకోవాలన్నారు. అదే విధంగా మండల పరిధిలో మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు ఎటువంటి సాంకేతిక సమస్యలు ఉన్న గ్రామ సచివాలయ కోఆర్డినేటర్ దృష్టికి తేవాలన్నారు. అన్నదాతకు సంబంధించి పెండింగ్ ఈనామ్ భూముల వివరాలను తహశీల్దార్, ఆర్డీఓలు సంబంధిత సైట్ లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కువ శాతం వర్షాలు పడుతున్న నేపథ్యంలో నీటి నిల్వలు ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా విష జ్వరాల పట్ల కూడా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అందుకు ఎంపిడిఓలు క్షేత్ర స్థాయిలో పర్యటించి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అంతేకాకుండా పారిశుద్ధ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పి4 (పబ్లిక్-ప్రైవేటు-పీపుల్స్-పార్ట్నర్ షిప్) సంబంధించి ఆగస్టు 15వ తేది నాటికి జిల్లాలో నమోదైన బంగారు కుటుంబాలకు చేయూతను ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా జిల్లా అధికారులు కూడా మార్గదర్శులుగా నమోదై బంగారు కుటుంబాలకు అవసమైన చేయూతను అందజేయాలన్నారు. వివిధ శాఖలకు సంబంధించి వార్త పత్రికల్లో వచ్చే ప్రతికూల అంశాలపై జిల్లా అధికారులు సంబంధిత మండల అధికారుల నుండి సరైన వివరణ తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## దొంగ నోట్ల ముఠా గుట్టు రట్టు...

**- ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు**



**అన్నమయ్య పెన్ పవర్ జులై 7 :** అన్నమయ్య జిల్లా, రాయచోటి ఎస్పీ కార్యాలయంలో నేడు సోమవారం మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ,వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ మాట్లాడుతూ జూన్ నేల 26 వ తేది వాయల్పాడు లోని లక్కీ బ్రాందీ షాపు మేనేజర్ నవీన్ కుమార్ దగ్గరకు 500 రూపాయల నోట్ తో మద్యం కొనేందుకు కాలేషా అనే వ్యక్తి వచ్చాడని, ఇంతకు ముందు కూడా రెండుసార్లు దొంగ నోట్లు ఇచ్చావు మళ్లీ ఇప్పుడు దొంగ నోటు తెచ్చావు అనగానే కాలేషా అనే వ్యక్తి పారిపోయాడన్నారు. లక్కీ వైన్ షాప్ మేనేజర్ అయిన నవీన్ కుమార్ వెంటనే వాయల్పాడు పోలీస్ స్టేషన్ లో సిఐ జె.ప్రసాద్ బాబుకు ఫిర్యాదు చేయగా,ఈ నకిలీ కరెన్సీ నోట్ల ముఠా చీకటి పడగానే 500 రూపాయల నకిలీ కరెన్సీ ని మార్చే పనిలో ఉందన్న విషయం పసిగట్టిన పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నకిలీ కరెన్సీ చలామణిపై నిఘా పెట్టిన పోలీసులు పక్కా సమాచారం ఆధారంగా ఈ ముఠా మదనపల్లి, బెంగళూరు ప్రధాన రహదారిలో వాయల్పాడు క్రాస్ వద్ద గల నయారా పెట్రోల్ బంక్ దగ్గరలో ఉన్నారని వాయల్పాడు సిఐ, వారి సిబ్బంది వెళ్లగా పారిపోవుటకు ప్రయత్నం చేయగా వారిని చుట్టుముట్టి పట్టుకుని పెద్దమనుషుల సమక్షంలో విచారించగా షేక్ కాలేషా వలీ ద్వారా తీగ లాగితే డొంక కదిలినట్లు కర్ణాటకకు చెందిన రాథోడ్, కుమార్, బాబు (పరారీలో ఉన్నాడు) దొంగ నోట్ల చలామణి గురించి ఒప్పుకున్నరన్నారు. వీరి ముగ్గరిపై ఇదివరకే కర్ణాటక లో పాత కేసులు ఉన్నాయని, పై ముగ్గురు మదనపల్లి లో దొంగ నోట్లను ముద్రించి చలామణి చేసేలా పతకం రచించారు. వారి వద్ద నుంచి 500 రూపాయల ముద్రణతో ఉన్న 735 నకిలీనోట్లు, వాటిని ముద్రించడానికి ఉపయోగించే పరికరాలను స్వాధీనం చేసుకున్నమన్నారు. ఈ ముఠా నకిలీ నోట్లను ఎలా తయారు చేస్తోంది, వాటిని ఎలా పంపిణీ చేస్తోంది అనే వివరాలను ఎస్పీ మీడియాకు వివరించారు. ఈ దర్యాప్తులో మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉందని తెలిపారు. నిందితులను ఈ రోజు అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడం జరిగిందన్నారు.

**నిందితులు..:**

ఏ1. షేక్ కాలేషా వల్లి ఏ కలేసా,
ఏ2. వి.యం.ముస్తాక్ అహమద్ ఏ ముత్తు.
ఏ3. యస్ఎండి. హఫీజ్ ఏ హఫీజ్,
ఏ4. భీమసింగ్ పండిట్ రాథోడ్ ఏ భీమసింగ్ రాథోడ్,
ఏ5. టి.కుమారస్వామి ఏ కుమార్, తరువాయి 5లో..

## ద్వితీయ వార్షిక రక్తదాన వారోత్సవాలు పోస్టర్స్ ఆవిష్కరించిన కమలాపురం మండల తహశీల్దార్ శివ రామిరెడ్డి



**కమలాపురం పెన్ పవర్ జూలై 07 :** కడప జిల్లా స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల జూలై 10 నుంచి జూలై 16 వరకు నిర్వహిస్తున్న ద్వితీయ వార్షిక రక్తదాన వారోత్సవాలు కమలాపురం మండల తహశీల్దార్ శివ రామిరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.. కమలాపురం మండల తహశీల్దార్ శివ రామిరెడ్డి మాట్లాడుతూ వారం రోజులపాటు నిర్వహించే రక్తదాన శిబిరాల్లో భాగంగా జులై 11వ తేదీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ కమలాపురం నందు నిర్వహిస్తున్నారని రక్తం యొక్క ఆవశ్యకతను ప్రతి ఒక్కరు దృష్టిలో ఉంచుకొని రక్తదానం చేసేందుకు, రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.. అలాగే జూటురు విజయ్ కుమార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు, వ్యాపారస్తులు, స్వచ్ఛంద సేవకులు ప్రతి ఒక్కరు పాల్గొని రక్తదాన వారోత్సవాలను పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పోగ్రామ్ ఆఫీసర్ మధు, ట్రస్ట్ సభ్యుడు ఉమేష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన వాతావరణంలో చదువులకు ప్రోత్సాహకం : వై.వి.యు




**కడప పెన్ పవర్ జూలై 7 :** పరిసరాలను పరిశుభ్రత ఆరోగ్యకరమైన వాతావరణంలో చదువులు సాగించవచ్చని యోగి వేమన విశ్వ విద్యాలయం జాతీయ సేవ పథకం యూనిట్-9 ప్రోగ్రాం ఆఫీసర్ డా.కె.శ్రీనివాసరావు అన్నారు. వైవీయూలో ఎన్ఎస్ఎస్ క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం. వెస్ట్ క్యాంపస్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డా.శ్రీనివాస రావు మాట్లాడుతూ వలంటీర్ల సేవలు విశ్వవిద్యాలయ అభివృద్ధికి అవసరమన్నారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఉన్న ముళ్ళున్న పొదలను తొలగించారు. అందరూ కలసి పిచ్చి మొక్కలను తొలిగించారు. చెట్లకు పాదులు తీసి నీళ్లు పట్టారు. క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంగా భాగంగ నిరంతరం పరిసరాలను శుభ్రంగా ఉంచుతున్నామన్నారు. కార్యక్రమంలో వాలంటీర్లు పాల్గొన్నారు.

## అరటి పరిశోధన కేంద్రం స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి






**అనంతపురం , పెన్ పవర్ జూలై 7 :** అరటి సంబంధించి టిష్యూ కల్చర్ మొక్కల ఉత్పత్తి మరియు పరిశోధన కొరకు పరిశోధన కేంద్రం ఏర్పాటు కొరకు జిల్లాలోని తాడిపత్రి మండలం తలారి చెరువు సర్వే నంబర్ 18 నందు అనుకూలమైన స్థలాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి సోమవారం ఢిల్లీ నుంచి విచ్చేసిన బిబిఎస్ఎస్ఎల్ ప్రతినిధి పరేష్ దేశాయ్ , రీస్ సెర్చ్ అండ్ డెవలప్మెంట్ ప్రతినిధి జయ ప్రకాష్, తెలుగు రాష్ట్రాల ప్రతినిధి ఇన్చార్జ్ తివారి మరియు అనంతపురం డివిజన్ రెవెన్యూ అధికారి కేశవ నాయుడు జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి లతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. భారతదేశ కేంద్ర ప్రభుత్వం అధీనంలో పనిచేస్తున్న భారతీయ బీచ్ సహకారి సమితి లిమిటెడ్ (బిబిఎస్ ఎస్ఐ) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందు వివిధ పంటల విత్తనాభివృద్ధి కొరకు మరియు ముఖ్యంగా అరటి సంబంధించి టిష్యూ కల్చర్ మొక్కల ఉత్పత్తి మరియు పరిశోధన కొరకు పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ప్రతిపాదనలు పంపడం జరిగింది. అలాగే అనంత పురం జిల్లా నందు ఏర్పాటు చేయమని జిల్లా కలెక్టర్ కు సూచనలు జారీ చేసిన నేపథ్యంలో నేడు పలు గ్రామాల స్థలాలను పరిశీలించి కేంద్ర సంస్థకు అనుకూలమైన విధంగా భూములను కలెక్టర్ పరిశీలించారు. 50 ఎకరాలలో అరటి టిష్యూ కల్చర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత స్థల పరిశీలన అనంతరం భూమి ప్రతిపాదనలు తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ప్రతినిధుల బృందం తో మాట్లాడుతూ ముఖ్యంగా కేంద్రం ఏర్పాటులో భాగంగా ప్రభుత్వానికి భూ సేకరణ ప్రతిపాదనలు పంపవలసి ఉన్నందున ప్రస్తుత స్థలాల ప్రాంతాలలో నీటి సౌకర్యం విద్యుత్ సరఫరా, రోడ్డు వసతి, నేల సామర్థ్యం, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాంతంలో అరటి టిష్యూ కల్చర్ కేంద్రం ఏర్పాటు అయితే ముఖ్యమైన ఆహార పంటగా మెరుగైన కణజాల కల్చర్ అరటి ఉత్పత్తితోపాటు రైతులకు నాణ్యమైన పరిశో దాత్మకమైన పంటమొక్కనుఅందించేందుకు వీలుంటుందని,తద్వారా అరటి పంట ఉత్పత్తి ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందన్నారు. అంతేగాక తాడిపత్రి ప్రాంతం నుండి అరటి పంట ఎగుమతి కొరకు రైల్వే సౌకర్యం కూడా ఉందని బృందానికి వివరించారు. రానున్న భవిషత్తు రోజుల్లో ఈ ప్రాంతంలో మరింత అభివృద్ధి తో పాటు ఉద్యాన పంట రైతులు ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కలెక్టర్ పర్యటనలో తాడిపత్రి తాసిల్దార్ సోమశేఖర్, మండల సర్వేయర్ రామ్మోహన్, పలువురు వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా అర్జీల పరిష్కారంలో నాణ్యత పెరగాలి


## రెవెన్యూ, రీసర్వే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించండి : జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి




**నంద్యాల, పెన్ పవర్ జూలై, 07 :** ప్రజా అర్జీల పరిష్కారంలో నాణ్యతను పెంచి అర్జీదారులు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజా పరిష్కార వేదికకు వచ్చే అర్జీదారుల సమస్యల పరిష్కారంలో అధికారులు మెరుగైన దృష్టి సారించాలన్నారు. జిల్లాలో రెవెన్యూ, రీసర్వే అంశాలపై ఎక్కువ శాతం ఫిర్యాదులు రావడం జరుగుతుందని అందుకు ఆర్డీఓలు, తహశీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ హెచ్చరించారు. ముఖ్యంగా ఆర్డీఓలు ప్రతి రోజూ తహశీల్దార్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా పరిష్కరించేలా చూడాలన్నారు. రీఓపెన్, గడువులోపల అర్జీలపై నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి సమీక్ష చేయడం జరుగుతుంది కాబట్టి వాటి పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా ప్రజా పరిష్కార వేదికకు వచ్చే విభిన్న ప్రతిభావంతుల కోసం 3 సహాయకులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని దరఖాస్తులు :** 1. మిద్దూరు మండలం, మిద్దూరు గ్రామానికి చెందిన టి.వెంకట లక్ష్మమ్మ తన భర్త చనిపోయి రెండు సంవత్సరాలు అయ్యిందని తనకు వితంతు పెన్షన్ మంజూరు చేసేలా చూడాలని కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించుకున్నారు. 2. బనగానపల్లె మండలం, నందవరం గ్రామానికి చెందిన టంగుటూరి చిన్న సత్యనారాయణ రెడ్డి సర్వే నెం.779లో 3.15 సెంట్ల స్థలం కొనుగోలు చేయడం జరిగిందని, కానీ రిజిస్ట్రేషన్ సమయంలో సదురు సర్వే నెంబరు డిజిటల్ లాక్ తొలగించగలరని కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. 3. ఉయ్యాలవాడ మండల, ఉయ్యాలవాడకు చెందిన టి.రామా నాయుడుకు ఇంజేడు గ్రామంలో 2.15 ఎకరాల పొలం ఉండగా, రీసర్వేలో అనంతరం ఇంకొక రైతు పొలం కలిపి ఆన్లైన్ లో నమోదు చేయడం ద్వారా తల్లికి వందనంకు చెందిన నగదు జమ కాలేదని, కావున రీసర్వే చేసి ఇంకొకరి పొలాన్ని తొలగించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 221 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. సదురు సమస్యలన్నింటినీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుడు అవాక్కయిన భగవంతుడు...






**కడప పెన్ పవర్ జూలై 8 :** ఒక పేద కట్టెలు కొట్టేవాడు. అలసిపోయి బావి దగ్గర కూర్చున్నాడు,అతని గొడ్డలి జారి బావిలో పడింది.

కట్టెలు కొట్టెవాడు తనకు మల్లా గొడ్డలి ఇప్పించమని దేవుణ్ణి వేడుకున్నాడు దేవుడు ప్రత్యక్షమై ఒక వజ్రాల గొడ్డలిని చూపించాడు "ఇది నీ గొడ్డలినా?" అన్నాడు 'కాదు ' అన్నాడు పేదవాడు దేముడు ఒక బంగారు గొడ్డలి చూపిస్తూ, "ఇది నీ గొడ్డలినా?" అన్నాడు, 'కాదు ' అన్నాడు పేదవాడు ఇలాగె వెండి గొడ్డలి కూడా తిరస్కరించాడు. చివరికి తన ఇనప గొడ్డలి చూపిస్తూ, 'ఇది నాది' అన్నాడు. భగవంతుడు పేదవాడి ప్రామాణికతను మెచ్చుకున్నాడు. అన్ని గొడ్డళ్ళు నువ్వే పెట్టుకో" అని చెప్పి అదృశ్యమయ్యాడు. మరొక రోజు పేదవాడు తన భార్యతొ కలిసి అడవికి వెళ్ళాడు. దురదృష్ట వశాత్ అతని భార్య కాలు జారీ బావిలో పడిపోయింది. కట్టెలు కొట్టేవాడు దేవుడిని ప్రార్థించాడు. దేవుడు ప్రత్యక్షమై మల్లికా శరావత్ ను చూపించి " ఈమె నా నీ భార్యా" అని అడిగాడు. " అవును దేవుడా ఈమె నా భార్య" అన్నాడు కట్టెలు కొట్టేవాడు. దేవుడికి కోపం వచ్చింది. "గొడ్డలి విషయంలో అంతా ప్రామాణికంగా ఉన్నవాడివి, నువ్వు నీ భార్య విషయంలో ఎందుకు అబద్ధం చెపుతున్నావు" అని అడిగాడు. అందుకు కట్టెలు కొట్టేవాడు చెప్పాడు. " దేవా నేను ఈమెను నా భార్య కాదు అంటాను. తర్వాత నువ్వు కాజోల్ అగర్వాల్ ని చూపుతావు. ఆమె కూడా నా భార్య కాదు అంటాను. తర్వాత కరీనాకపూర్ ని చూపుతావు. ఆమెను కూడా నేను తిరస్కరిస్తాను. తర్వాత నా అసలు భార్యని చూపుతావు. తర్వాత అందర్నీ ఏలుకోమంటావు. ఈ కాలంలో ఇంత మందిని పోషించే స్థోమత నాకు లేదు" అన్నాడు.దేవుడవాక్కైపోయాడు.



సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి పెన్ పవర్.

# అర్జీల పరిష్కారంలో అర్జీదారుని సంతృప్తే ధ్యేయం

## - పిజిఆర్ఎస్ లో 332 వచ్చిన అర్జీలు - జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్





**చిత్తూరు, పెన్ పవర్ జూలై 07 :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి అందిన అర్జీలను క్షుణంగా పరిశీలించి వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలోసోమవారం నిర్వహించిన పిజిఆర్ యస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన అర్జీలను కలెక్టర్ సుమిత్ కుమార్, స్వీకరించారు. జిల్లా కలెక్టర్ వారితోపాటు జిల్లా జాయింటు కలెక్టరు జి విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పడాల్ తో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో డి ఆర్ ఓ మోహన్ కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ అనుపమ, డిప్యూటీ కలెక్టర్ విజయ లక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పిజిఆర్ యస్ లో వచ్చిన సమస్యల అర్జీలను పెండింగు లేకుండా వేగంగా పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రతి అర్జీని పరిశీలించి ఎండార్స్మెంట్లను ఇవ్వాలని, సంబంధిత ఆర్డీవోలు వారి పరిధిలోని మండలాలలో పర్యటించి ఎండార్స్మెంట్లను పరిశీలిం చాలని ఆదేశించారు. రీ ఓపెన్ కి అవకాశం లేకుండా అర్జీదారులు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చేయాలన్నారు.ఆయా కార్యాలయాలకు పిజిఆర్ యస్ కింద అర్జీలు సమర్పించేందుకు వచ్చే ప్రజలను ఆప్యాయతతో పలకరించి సమస్యలను అడిగి తెలుసుకుని అర్జీలను స్వీకరించాలని అన్నారు. ప్రతి వారం నిర్వహించే సోమవారం పీజేఆర్ ఎస్ కార్యక్రమం నందు జిల్లాలోని హెచ్వోడీలందరూ ఉదయం 9.30 గంటలకు రావాలని ఆదేశించారు.

**మొత్తం : 332 అర్జీలు**

**ఇందులో శాఖల వారీగా అర్జీల వివరాలు :**

రెవిన్యూ శాఖకు సంబంధించి 265, పోలీస్ శాఖ 11, జిల్లా పంచాయతీ శాఖ 3, విద్యాశాఖ 3, ఐసిడిఎస్ 1, దేవాదాయ శాఖ 2, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ 1, డిఆర్ డి ఏ 25, విద్యుత్ 1, పౌర సరఫరాల శాఖ 8, మునిసిపల్ కమిషనర్ చిత్తూరు 1, పశు సంవర్ధక శాఖ 1, మెప్మా 1, వ్యవసాయ శాఖ 3, గృహ నిర్మాణ శాఖ 1, ఆర్‌డబ్ల్యూఎస్ 2, ఎంపిడిఒ బైరెడ్డిపల్లి 1, ఎంపిడిఒ గంగాధర నెల్లూరు 1, ఎంపిడిఒ పెనుమూరు 1, ఎంపిడిఒ వి.కోట 1, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, ట్రైనీ కలెక్టర్, డిఆర్ఓ, ఆర్‌డిఓ, డిప్యూటీ కలెక్టర్ లు అనుపమ, విజయలక్ష్మిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిద శాఖలకు సంబందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో కవచ ప్రతిష్ట



## వైయస్సార్సీపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి



**సిద్ధవటం పెన్ పవర్ జూలై 7 :** వైయస్సార్ కడప జిల్లాలోని సిద్ధవటం మండలానికి,(రాజంపేట నియోజకవర్గం) చెందిన, వైయస్సార్సీపి సీనియర్ మహిళా నేత ఏకుల రాజేశ్వరి రెడ్డిని వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళ విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించారు. వైయస్ఆర్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కమిటీ నుంచి నియామక ఉత్తర్వులు విడుదలయ్యాయి. ఈ సందర్భంగా సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తనకు రాష్ట్రస్థాయిలో పదవి రావడానికి ముఖ్యకారకులు రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, రాజంపేట ఎంపి పివీ మిథున్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథరెడ్డి సహకారంకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా అన్నారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి అప్పగించిన ఈ పదవికి న్యాయం చేస్తానని ఆమె తెలిపారు. మహిళల సమస్యలపై వైఎస్ఆర్సిపి తరఫున తాను ఎటువంటి ఉద్యమానికైనా, పోరాటానికైనా సిద్ధమనేని తెలిపారు. మహిళలకు అండగా ఉంటూ వారికి సేవలు చేసుకునే భాగ్యం పార్టీ తరఫున కల్పించినందుకు వైయస్సార్‌సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేకంగా రుణపడి ఉంటానన్నారు.

## ద్వితీయ వార్షిక రక్తదాన వారోత్సవాలు పోస్టర్స్ ఆవిష్కరణ

### ఎస్.బాబాఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప..



**కడప పెన్ పవర్ జూలై 05 :** కడప జిల్లా స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల జూలై 10 నుంచి జూలై 16 వరకు నిర్వహిస్తున్న ద్వితీయ వార్షిక రక్తదాన వారోత్సవాలు పోస్టర్స్ గౌరవ ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.. గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ, గౌరవ ఎస్.బాబా ఫక్రుద్దీన్,సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,కడప మాట్లాడుతూ రక్తం యొక్క ఆవశ్యకతను ప్రతి ఒక్కరు దృష్టిలో ఉంచుకొని రక్తదానం చేసేందుకు, రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని మరియు స్వచ్ఛంద సంస్థలు రక్తం కొరతను నిర్మూలించేందుకు ఈ బాధ్యతను తీసుకున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ద్వితీయ వార్షిక రక్తదాన వారోత్సవాలు ప్రతి ఒక్కరు విజయవంతం చేసి కడప రక్తదాతలుగా పేరు ప్రతిష్టలు తీసుకొనిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా ప్రతినిధులు జూటూరు విజయ్ కుమార్, పుల్లగూర విష్ణువర్ధన్, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వనిపెంట గురుకులంలో టీచర్ ఆత్మహత్య... - ప్రిన్సిపల్ వేధింపులు

**మైదుకూరు పెన్ పవర్ జూలై 7 :** వనిపెంట గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ వేధింపులు తాళలేక బయాలజీ టీచర్ ఆత్మహత్యాయత్నం.. నిత్యం వివాదాల్లో వనిపెంట గురుకుల పాఠశాల.. నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నట్టు తెలిపిన టీచర్ భర్త.. టీచర్ కు చదువు చెప్పను రాదంటూ వేధిస్తోంది అంటున్న బంధువులు.. స్కూల్లో విషయాలను బయటకు చెప్తుం దంటూ వేధిస్తోందని ఆరోపణ.. అపస్మార్గ స్థితిలో బయాలజీ టీచర్.. స్థానిక ఆసుపత్రికి తరలింపు మెరుగైన వైద్యం కోసం కడపకు తరలించిన బంధువులు.



# 'స్వర్ణ కడప' స్థాపన అందరి బాధ్యత..!

**(3వ పేజీ తరువాయి)** జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లా ఆర్థిక ఆశయం ఆంధ్రప్రదేశ్ లక్ష్యం 2047 నాటికి తలసరి ఆదాయం రూ. 43,000 కోట్లతో 2.4 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా అవతరించిందన్నారు. ఇది 15% వార్షిక వృద్ధిని లక్ష్యంగా చేసుకుందన్నారు. మొత్తం రాష్ట్ర పరిపాలనా యంత్రాల యొక్క చురుకైన ప్రమేయంతో డిసెంబర్ 13, 2024 న విజన్ పత్రం ఖరారు చేసి లాంచ్ చేయడం జరిగిందన్నారు. వైఎస్ఆర్ కడప జిల్లా ఆర్థిక వ్యవస్థ.. వ్యవసాయం, పరిశ్రమ మరియు సేవలు మొదలైన మూడు కీలక రంగాలచే నడపబడుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దిశా నిర్దేశంతో.. జిల్లాలోని స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుంటూ.. సంపదను సృష్టించడం తోపాటు ఉద్యోగాలు సృష్టిస్తున్నామన్నారు. పి 4 అమలు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరు నెలలుగా క్షేత్ర స్థాయిలో విస్తృత సర్వే, సమాచారం సేకరించి, పి 4ను తీసుకువచ్చారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నత ఆశయాలు, ఆలోచనలను సాకారం చేసే దిశగా అందరం కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. బంగారు కుటుంబాలకు అవసరమైన అవసరాలను క్షుణ్ణంగా గుర్తించి, వారికి సహాయ సహకారాలు అందించే మార్గదర్శులను ఎంపిక చేయాలన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందిన వారు.. వారి గ్రామాల్లోని ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను ఆపన్నహస్తం అందించాలనే సదుద్దేశ్యంతో మార్గదర్శులు కూడా ముందుకొస్తే.. పి4 కార్యక్రమం 100 శాతం విజయవంతం చేయవచ్చని, స్వర్ణాంధ్రప్రదేశ్ ఆశయ సాధన సంపూర్ణం అవుతుందన్నారు. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ.. విజన్ 2020 సృష్టికర్త చంద్రబాబునాయుడు అని, 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్ గా మారాలని కోరుకున్న విజనరీ నాయకుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తి చేసుకుని.. ఒక ప్రక్క అభివృద్ధి, మరో ప్రక్క సంక్షేమ పథకాలు ప్రజలకు సంతృప్తి స్థాయిలో అందజేస్తూ.. భవిష్య తరాల గురించి ఆలోచించే గొప్ప నాయకులన్నారు.

పీ4 విధానాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని పిలుపునిచ్చారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ఒక గ్రామంలో పుట్టి అక్కడే చదివి తిరిగి విదేశాల్లో స్థిర పడినవారు ఉండవచ్చు.. ఉన్నత స్థానంలో ఉన్నవారు కావచ్చు.. వ్యాపార రంగంలో ఉన్నవారు కావచ్చు. మనం బంగారు కుటుంబాల కోసం ఏదైతే సర్వే చేశామో అది గ్రామీణ స్థాయి నుంచి వారి అవసరాలు ఏంటి? వాళ్ళని ఈ రంగాల్లోనూ ముందుకు తీసుకురావాలి? అన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి పి 4 విధానం పెట్టారన్న విషయం అందరం గుర్తించుకోవాలన్నారు. ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్య మంత్రి దేశానికి ఒక ఆదర్శ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంను తీర్చి దిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించడం జరిగిందన్నారు. అందులో నాధర్మ భాగస్వామ్యం కావాలన్నారు. బంగారు కుటుంబాలను ఎంపిక చేయ డంతో పాటు ఈ బంగారు కుటుంబాలకు అవసరమైన సాయం అందించడానికి ముందుకు వచ్చే మార్గ దర్శులను గుర్తించాలన్నారు. ఎంతో మంది స్థానికంగా ఉన్న వారితో పాటు ఎన్ఆర్ఐ లు వారి ఊర్లను అభివృద్ధి చేయడం కోసం ముందుకు రావడం శుభ పరిణామం అని, వీరి అందరి సహకారంతో పి4 సాధనకు చిత్తశుద్ధితో పని చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. జిల్లాలో పి4 అమలుకు రూపొందించిన ప్రణాళిక అంశాలను పవర్ పాయింట్ ద్వారా ఇంఛార్జి మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో జేసీ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, అన్ని రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు, సీపీవో హజరతయ్య అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, నియోజకవర్గ ప్రత్యేకాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగ నోట్ల ముఠా గుట్టు రట్టు...

**(3వ పేజీ తరువాయి)**

ఏ6. షేక్ షఫీక్ అహ్మద్ ఏ షఫీ,
ఏ7. నందిమంగళం యెజాజ్ పాషా ఏ యెజాజ్,
ఏ8. వి.యం.పురా?న్,
ఏ9. షేక్ ఆసిఫ్,
ఏ 10. షేక్ సుహెల్ లు.

మరియు 1) 735 నకిలీ 500 రూపాయల నోట్లు,
2) 01 ఎపిసోన్ ఎకతంక్ యల్ 3210 ప్రింటర్,
3) తినపిల్ ఏ 4 800 జియస్ ఏం, పేపర్ల 03 పెట్టెలు,
4) 01 లెనోవో ల్యాప్‌టాప్,
5) 12 సెల్ ఫోన్స్,
6) ఆర్బిఐ అక్షరాలతో ముద్రించ బడిన ఆకుపచ్చ రిబ్బన్లు వాళ్ళ దగ్గర స్వాదినం చేసుకున్నారు.

**ప్రజలకు జిల్లా ఎస్పీ సందేశం ఏమనగా.. :** "నకిలీ కరెన్సీ చెలామణిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా అనుమానాస్పద లావాదేవీలు జరిగినా, నకిలీ నోట్లు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, తెలియకుండా నకిలీ నోట్ల ను వాడటం కూడా నేరమేనని,కాబట్టి ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని అని ఆయన కోరారు. పోలీసులు అక్రమ కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతారని, ప్రజల సహకారంతో నేరాలను అరికట్టగలమని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కేసులో నిందితులను అరెస్టు చేయడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రాయచోటి డిఎస్పీ, యం.ఆర్. కృష్ణమోహన్, వాయల్పాడు సిఐ. జె. ప్రసాద్ బాబు, యస్ఐలను అభినందించారు. సిబ్బందికి జిల్లా ఎస్పీ, నగదు రివార్డులు ఇచ్చి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి (పరిపాలన) యం.వెంకటాద్రి, రాయచోటి డిఎస్పి యం.ఆర్.కృష్ణ మోహన్, వాయల్పాడు సిఐ జె.ప్రసాద్ బాబు, ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి



**(3వ పేజీ తరువాయి)** కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 10, పత్తికొండ ఆర్డీఓ వద్ద 5, కర్నూలు ఆర్డీఓ వద్ద 3, ,కలెక్టరేట్ ఏవో వద్ద 3, ఉద్యాన శాఖ, సర్వే ఏడి, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, డీపీఓల వద్ద ఒక్కొక్క అర్జీ చొప్పున పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సిఎంఓ గ్రీవెన్స్‌లు పెండింగ్ ఉండ కూడదని, ఎప్పటికపుడు పరిష్కారం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

**రానున్న 10 రోజుల్లో బిఎల్ఓలను అపాయింట్మెంట్ చేసే విధంగా చర్యలు చేపట్టండి :** బిఎల్ఓలు చాలా మంది బదిలీలు అయ్యారని, ఈసారి స్పెషల్ సమ్మరీ రివిజన్ ఉండదని , ఇంటెన్సివ్ రివిజన్ ఉంటుందని, రానున్న 10 రోజుల్లో ప్రతి పోలింగ్ బూత్‌లో బిఎల్ఓలను నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈఆర్ఓలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక...





**పామిడి, పెన్ పవర్ జూలై07 :** అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గ పరిధిలోని పామిడి మండల కేంద్రంలోని జగన్నాథ పద్మావతి ఫంక్షన్ హాల్ నందు నేటి సోమవారం ఉదయం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి వివిధ సమస్యలతో కూడిన అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి., అనంతపురము ఎంపీ అంబికా లక్ష్మి నారాయణ. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు ప్రజల నుండి అర్జీలు తీసుకుంటున్న జెసి శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ , డిఆర్ఓ మలోలా, ఎస్డీసీ లు మల్లికార్జున, తిప్పేనాయక్,ఆనంద్, రామకృష్ణా రెడ్డి, జేడి వ్యవసాయ శాఖ ఉమా మహేశ్వరమ్మ. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అర్జీ దారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ సృష్టికర్త మన వైయస్ రాజశేఖర్ రెడ్డి

## ఓర్సు బాలకొండయ్య మాజీ కార్పొరేటర్, కడప బీసీ సంఘ నేత



**కడప పెన్ పవర్ జూలై 7 :** రైతు బాంధవులు.. ఆరోగ్యశ్రీ సృష్టికర్త, 108 104 రూపకర్త, ఎంతోమందికి ప్రాణం పోసిన దైవం.. ఫిజ్ రీమెంట్ ఇచ్చిన విద్యాదాత.. జలయజ్ఞ ప్రదాత.. పేదలకు సొంతింటి కలలు నిజం చేసిన నాయకుడు.. నాయకత్వానికి కొత్త అర్థం చెప్పిన లీడర్ ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించిన నాయకుడు.. నాయకుడంటే ప్రజాసేవకుడని అర్థం చెప్పిన సైనికుడు శత్రువు సైతం మెచ్చుకునేలా పరిపాలన సాగించిన ప్రజా బంధువు వ్యవసాయం అంటే దండగ కాదు పండగా చేసి చూపించిన నాయకుడు రైతును రాజు చేసిన మారాజు రాజన్న పరిపాలనకు కొత్త అర్థం చెప్పిన రారాజు రాజన్న రాష్ట్ర ప్రజల గుండెల్లో ఇప్పటికీ గూడుకట్టుకున్న రారాజు రాజన్న ప్రజా సంక్షేమానికి కొత్త అర్థం చెప్పి ప్రజలు డబ్బులేక ఏ ఒక్క పేదవాడి విద్యార్థి విద్య ఆగకూడదు అని ఫీజురీ మెంట్ అందించిన నాయకుడు ఏ పేదవాడు వైద్యానికి డబ్బులు లేక చనిపోకూడదు అని ఆరోగ్యశ్రీ 108 104 సృష్టించిన సృష్టికర్త విద్యకు వైద్యానికి కొత్త రూపంపోసిన మహా నాయకుడు.. అని ఓర్సు బాల కొండయ్య మాజీ కార్పొరేటర్ కొనియాడారు.

## ఫిర్యాదుదారులకు నాణ్యమైన పరిష్కారం అందించండి : జాయింట్ కలెక్టర్ అదితి సింగ్






**వైయస్సార్ కడప పెన్ పవర్, జులై 07 :** పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం అందించాలని జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ మాట్లాడుతూ... ఫిర్యాదులకు అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచిస్తూ.. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని పిర్యాదులు.. :**

1) గోపవరం మండలానికి చెందిన రమాదేవి అనే మహిళ మా కుటుంబం పేరు మీద సెంటు భూమి స్థలం కూడా లేదని ఆన్లైన్లో భూమి ఉన్నట్లుగా చూపించడంతో మా ఇద్దరి కూతుర్లకు తల్లికి వందనం నగదు జమకాలేదని ఆన్లైన్లో భూమి వివరాలు తొలగించి తల్లికి వందనం పథకం మంజూరు చేయాలని అర్జీని సమర్పించారు.

2) వియన్ పల్లి మండలం ఉరుటూరు గ్రామానికి చెందిన గోపాల్ తమ కూతురికి గురుకుల పాఠశాల హాస్టల్ వసతి గృహంలో చేర్పించడానికి అనుమతి కోరుతూ అర్జీ సమర్పించారు.

3) కాశినాయన మండలం రెడ్డి కొట్టాల గ్రామానికి చెందిన సుబ్బలక్ష్మమ్మ మా ఇంటి స్థలాన్ని ఆక్రమించారని వారిపై తగు చర్యలు తీసుకొని మా ఇంటి స్థలాన్ని మాకు ఇప్పించాలని పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసీ వెంకటపతి, మెప్మా పీడీ కిరణ్ కుమార్,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీ నీవా నీటితో జిల్లాలో ఉన్న 33 ట్యాంక్‌లను పూర్తిగా నింపాలి

## నీటిపారుదల సలహా మండలి సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




**కర్నూలు, పెన్ పవర్ జూలై 07 :** ఖరీఫ్‌కు సంబంధించి కే.సి.కెనాల్ నుండి కర్నూలు జిల్లా ఆయకట్టు 3763 ఎకరాలకు జూలై 15 వ తేది నుండి నీటిని అందించేందుకు నీటిపారుదల సలహా మండలి నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన నీటిపారుదల సలహా మండలి సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎమ్మెల్సీ బిటి నాయుడు, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత,ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఎల్ సికి సంబంధించి జూలై 10వ తేదీ ఇండెంట్ పెడితే, 18 వ తేది నుండి నీటిని విడుదల చేసేలా నీటి పారుదల సలహా మండలి ద్వారా నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు.

గుండ్రేవుల, వేదవతి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తీర్మానించడం జరిగిందన్నారు.. అలాగే హంద్రీ నీవా నుండి కల్లూరు మండలం నాయకల్లు, కోడుమూరు మండలం లద్దగిరి గ్రామాల వద్ద రెండు స్లూయిస్ లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేయడం జరిగిందన్నారు..హంద్రీ నీవా కాలువ సామర్థ్యం 3850 క్యూసెక్కులకు పెంచుతూ చేపడుతున్న విస్తరణ పనులను త్వరలో పూర్తిచేసి, జూలై 15 నుంచి నీటిని విడుదల చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ తెలిపారు. ఇది జిల్లాకు మంచి విషయం అని కలెక్టర్ పేర్కొన్నారు.. ఉమ్మడి జిల్లాలో 68 చెరువులు నింపే పథకంలో భాగంగా హంద్రీ నీవా నీటితో జిల్లాలో ఉన్న 33 ట్యాంక్ లను పూర్తిగా నింపాలన్నారు..గత ఏడాది జిల్లాలో అన్ని చెరువులను నింపడం వల్ల జిల్లాలో నీటి సమస్య అంతగా రాలేదన్నారు.

అదే విధంగా ఈసారి కూడా జూలై 15 వ తేది నీటినివిడుదల చేయగానే, చెరువులు నింపేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు.. ఇలాగే మార్చి 31 వరకు చెరువులను నింపుతూనే ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు గ్రామీణ నీటి సరఫరా శాఖ, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.. చెరువుల్లో పూడికతీత అవసరమైతే NREGS కింద వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

ఇరిగేషన్ అధికారులు తహసీల్దార్లు టీములుగా ఏర్పడి, ఆయా ప్రాంతాల్లో చెరువులను వీఆర్వోల ద్వారా విజిట్ చేయించి, ఎక్కడైనా దెబ్బతిని ఉంటే వెంటనే మరమ్మతులు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. కర్నూలు నగరానికి తాగు నీటి సమస్య లేకుండ హెచ్ ఎన్ ఎస్ ఎస్ కి ఎపుడైతే నీటిని విడుదల చేస్తారో, ఆ వెంటనే గాజుల దిన్నె ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయాలని కలెక్టర్ హెచ్ ఎన్ ఎస్ ఎస్ అధికారిని ఆదేశించారు. బసాపురం ట్యాంక్ మరమ్మత్తుల గురించి ఆదోని ఎమ్మెల్యే లేవనెత్తిన అంశంపై మాట్లాడుతూ, బసాపురం ట్యాంకు కు సంబంధించి కొంతమేరకు ఎన్ఆర్ఈజీఎస్‌లో పనులు చేసే అవకాశం ఉండవచ్చని, ఆ అంశాన్ని పరిశీలించాలని కలెక్టర్ డ్వామా పీడీ వెంకటరమణయ్యను ఆదేశించారు. ఎల్ఎల్సి నుండి నీటి కొరకు ఎంత ఇండెంట్ పెడితే అంతే వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇరిగేషన్ ఎస్ఈని ఆదేశించారు. బి. తాండ్రపాడు గంగమ్మ చెరువుకు సంబంధించి ఎన్జీటీ తీర్పు ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీవోను ఆదేశించారు. జిల్లాలో యూరియా కొరత ఎక్కడ కూడా లేదని కలెక్టర్ తెలిపారు.. కొంత కృత్రిమ కొరత సృష్టిస్తున్నట్లు తెలుస్తోందని, వ్యవసాయ అధికారులతో ఈ అంశంపై సమీక్ష నిర్వహించి, సమస్య లేకుండా చూడాలని, ఇందుకు సంబంధించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు..

# రక్తదాన వారోత్సవాలు గోడపత్ర ఆవిష్కరణ

## ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



**మైదుకూరు పెన్ పవర్ జూలై 7 :** కడప జిల్లాలోని స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో కడప జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ద్వితీయ వార్షికోత్సవ రక్తదాన వారోత్సవాలు పోస్టర్స్ విడుదల చేసిన రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మాత్యులు బి.సి జనార్ధన్ రెడ్డి, మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ గారి చేతులమీదుగా మైదుకూరు నందు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ 7రోజుల పాటు జిల్లాలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించే రక్త దాన శిబిరాల్లో యువతీ యువకులు మరియు రక్తదాతలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని, అలాగే కడప జిల్లాను రక్త కొరత లేని జిల్లాగా తయారు చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఒక సామాజిక బాధ్యతగా రక్త దానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడాలని, అలాగే మైదుకూరులో నిర్వహించు రక్తదాన శిబిరంలో యువతీ యువకులు రక్తదానం చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములపాకు నాగేశ్వర్ రెడ్డి, ఇమ్మిడిశెట్టి సతీష్ బాబు, నియాజ్, సుబ్బు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్, జూటూరు విజయకుమార్, చంద్ర, వాగ్దాడం శివశంకర్ పాల్గొన్నారు.

# ప్రతి ఇంట్లో ఒక ఎంటర్ప్రెన్యూర్ ఉండాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం

## జేఎన్టీయూ వీసీ సుదర్శన్ రావుతో సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి




**అనంతపురం పెన్ పవర్ జూలై 7 :** ప్రతి ఇంట్లో ఒక ఎంటర్ ప్రెన్యూర్ ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. రతన్ టాటా ఇన్నోవేషన్ కార్యక్రమంలో భాగంగా అనంతపురం జేఎన్టీయూలో ఏర్పాటు కాబోతున్న స్పోక్ సెంటర్ పై ఆయన వీసీ సుదర్శన్ రావ్‌తో సమావేశమయ్యారు. అనంతపురం ఆర్.అండ్.బి అతిథి గృహంలో వీసీతో స్పోక్‌కు సంబంధించిన అంశాల గురించి చర్చించారు. ఇప్పటికే స్పోక్ కు ప్రభుత్వం 30 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసింది. సెంటర్ ఏర్పాటుపై ఎమ్మెల్యే దగ్గుపాటి చర్చించారు. ప్రధానంగా ఎక్కువ మంది యువతకు అవకాశం కల్పించే విధంగా ఈ సెంటర్ ఉండాలని ఆయన జేఎన్టీయూ వీసీని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ 2047లో భాగంగా అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతపురం జేఎన్టీయూలో ఒక స్పోక్ ను ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. స్కిల్ డెవలప్‌మెంట్, స్టార్టప్‌ల ప్రోత్సాహం కోసం ఈ స్పోక్ ఒక కేంద్రంగా పనిచేయనుందన్నారు. యువతకు నైపుణ్య శిక్షణ అందించడం, వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడం, స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడం, ఉపాధి అవకాశాలను సృష్టించడం వంటివి జరుగుతాయన్నారు. ఈ ప్రాజెక్టులో గ్రీన్‌కో ఎనర్జీ , ONGC , GAIL, అవంతి గ్రూప్ వంటి ప్రముఖ సంస్థలు గవర్నింగ్ కమిటీలో భాగస్వాములుగా ఉన్నాయన్నారు. స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం, స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడం ద్వారా ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా అత్యంత కరువు జిల్లాగా ఉన్న అనంతపురంలో ఈ కేంద్రం ఏర్పాటు కావడం సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే దీని కార్యకలాపాలు కూడా ప్రారంభం అవుతాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# వెటర్నరీ విద్యార్థులకు శుభవార్త

**తిరుపతి పెన్ పవర్ జూలై 7 :** తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ పరిధిలోని గరివిడిలో ఉన్న 'కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్'లో 2022-23, 2023-24 విద్యా సంవత్సరాలకు గానూ మూడవ, నాల్గవ సంవత్సరాల బీవీఎస్సీ, ఏహెచ్ కోర్సులు పునరుద్ధరణ గురించి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చూపిన చొరవ వలన కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. 2022 సంవత్సరం నుండి ఈ కోర్సులకు అనుమతి లేదు. వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి సంబంధిత కోర్సులకు అనుమతులను పునరుద్ధరిస్తూ లేఖను విడుదల చేశారు. మంగళవారం కేంద్ర పశుసంవర్ధక&పాడిపరిశ్రమ మంత్రిత్వ శాఖ మంత్రి లాలన్ సింగ్‌ను కలసి మరిన్ని విషయాలు చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

## కడప డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థులకు మద్దతు : మాజీ డిప్యూటీ సీఎం ఎస్. బి.అంజాద్ భాష




**కడప, పెన్ పవర్ జూలై 7:** కడపలోని డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో విద్యార్థులు చేస్తున్న నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష. విద్యార్థులు ADCET నోటిఫికేషన్ విడుదల చేయాలని, COA అనుమతులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్నారు. ఈ సందర్భంగా అంజాద్ భాష మాట్లాడుతూ, "ఈ యూనివర్సిటీకి ఇప్పటికీ నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం, పర్మిషన్లు మంజూరు చేయకపోవడం వెనుక రాజకీయ కుట్ర ఉందనే అనుమానం వేస్తోంది. వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి పేరు ఈ యూనివర్సిటీకి పెట్టినందునే దీనిని పట్టించుకోవడం లేదని భావిస్తున్నాం," అని పేర్కొన్నారు. ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్‌ని ఫోన్ ద్వారా సంప్రదించినా, ఆయన అందుబాటులోకి రాలేదని అంజాద్ భాష తెలిపారు. జూలై 8న, మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి జయంతి సందర్భంగా పులివెందులకు రానున్న మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మొహమ్మద్ షఫీ, జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శివప్రసాద్, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు గురు సాయి దత్త, రాష్ట్ర యువజన సంయుక్త కార్యదర్శి గురు ప్రసాద్, నాయకులు ఇబ్రహీం మియా, సాయిఫ్, తదితరులు ఉన్నారు.

# విద్య పురోగతికి ప్రతి ఒక్కరు శ్రమించాలి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు, పెన్ పవర్ జూలై 7 :** విద్య పురోగతికి ప్రతి ఒక్కరు శ్రమించాలి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో మెగా పిటిఎం 2.0 మార్గ దర్శకాలను వివిధ ప్రైవేట్ పాఠశాలయాజమాన్యులతో ముందస్తు ఏర్పాట్లు భాగంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 10న నిర్వహించనున్న మెగా పేరెంట్–టీచర్స్ మీట్ ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ తెలిపారుజిల్లాలో సుమారు 36,596 లక్షల మంది ప్రైవేట్ విద్యార్థులు, 178 ప్రైవేటు స్కూల్స్ ఉన్నాయన్నారు. అన్ని యాజమాన్యాల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, గిరిజన, సాంఘిక, వెనుకబడిన తరగతుల సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో మెగా పేరెంట్–టీచర్స్ మీట్ ను నిర్వహిస్తున్నామన్నారు. ఆయా పాఠశాలల ప్రాంగణాలను సర్వాంగ సుందరంగా అలంకరించి విద్యార్థుల తల్లిదండ్రులను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి ఈ సమావేశాలు నిర్వహించాలన్నారు. జిల్లా స్థాయిలో ఇన్చార్జి మినిస్టర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో కూడా సర్పంచ్ మొదలుకొని ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొంటారన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలలు (ప్రైవేట్, ప్రభుత్వ), జూనియర్ కాలేజీలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య పరస్పర అవగాహన పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్నిచేపడుతున్నామన్నారు. ఇది ఒక పండుగ వాతావరణంలో, సమగ్ర విద్యా అభివృద్ధికి దోహదపడే విధంగా నిర్వహించనున్నామన్నారు.ఈ కార్యక్రమం ఉదయం 9 గంటలకుప్రారంభమైమధ్యాహ్నం భోజనం సమయం వరకు నిర్వహించడంజరుగుతుందన్నారుఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పిల్లలందరికీ నాణ్యమైన విద్యనూ అందించడానికి విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధిని నిర్ధారించడానికి పాఠశాల విద్య, సమాజ భాగస్వామ్యంతో జూలై, 10న మెగా పిటిఎం2.0 కార్యక్రమం నిర్వహణ. తల్లి తండ్రులకు వారి పిల్లల విద్యా పురోగతి, ప్రవర్తన సామాజిక సమస్యల గురించి అవగాహన చేసుకోవడానికి మెగా పిటిఎం దోహద పడుతుందని తెలిపారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో ఒక రోజు మెగా పేరెంట్–టీచర్ మీటింగ్లను (మెగా PTMలు) వేడుకగా నిర్వహించాలన్నారు.

మెగా పిటిఎం తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు వారధి, తద్వారా ప్రతి పిల్లవాడికి ఫలితాలను మెరుగుపరచడానికి ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు కలిసి పని చేయడానికి వీలు కల్పిస్తుందన్నారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు సమగ్ర పురోగతి కార్డులను (Holistic Progress Cards) అందిస్తారు. తద్వారా ప్రతి బిడ్డ విద్యా పురోగతి తెలుసుకుంటారు. ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సమావేశంలో పాఠశాల విద్యాపరమైన పనితీరు, మౌలిక సదుపాయాలు, కార్యాచరణ ప్రణాళికలను తెలియజేస్తారు. సరదా కార్యకలాపాలు, ఆటలు ద్వారా కార్యక్రమంలో పాల్గొన్న అందరి తల్లిదండ్రుల మధ్య స్నేహ భావాన్ని పెంపొందించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కుటుంబ ఫోటో బూత్లు, పాజిటివ్ పేరెంటింగ్ సెషన్లు, ఏక్ పేడ్ మాకే నామ్ (అమ్మ పేరుతో మొక్క నాటడం) భాగంగా గ్రీన్ పాస్పోర్ట్ ఉన్నాయని, ఆసక్తిగల విద్యార్థులకు మొక్కలు సరఫరా చేయడానికి నమోదు చేసుకోవడానికి 'LEAP యాప్' అందుబాటులో మానసిక ఆరోగ్యం, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సందేశాలు, పిల్లల పురోగతిపై ఇంటరాక్టివ్ సెషన్లు ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో విద్యాశాఖాధికారి బి.వరలక్ష్మి, డెప్యూటి విద్యాశాఖాధికారి ఎన్. ఇందిరా, ఏపిసి వెంకటరమణ, ఎంఈఓ నటరాజ్, విద్యాశాఖ అధికారులు, అన్ని ప్రైవేటు స్కూళ్ల యజమాన్యులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే తాటతీస్తా! ఎస్సై ఎల్.తిమోతి



**కలసపాడు జూలై 7 పెన్ పవర్ :** కలసపాడు మండలంలోని గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే చట్టరీత్య చర్యలు తప్పవని ఎస్సై ఎల్. తిమోతి అన్నారు. సోమవారం రామాపురం గ్రామ గ్రామంలో అక్రమ మద్యం( బెల్ట్ షాప్) నిర్వహిస్తున్న బుట్ట. సుబ్బరాయుడు,(16) బోయపాటి, వెంకటరత్నం(19) బాసిరెడ్డి, రామ లక్ష్మమ్మ , నుండి(8) మొత్తం 43 బాటిల్లను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశారు. సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాలలో ఎక్కడైనా అక్రమ మద్యం అమ్మినట్లు మా దృష్టికి వస్తే వారిపై కేసులు నమోదు చేసి కోర్టుకు పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలసపాడు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్డిపల్లె మేకలకుంట వద్ద పేకాట రాయుళ్లు అరెస్టు



**కలసపాడు జూలై 7 పెన్ పవర్ :** కలసపాడు మండలంలోని రెడ్డిపల్లి గ్రామ సమీపంలో ఉన్న మేకలగుంట వద్ద కంప చెట్లలో పేకాట ఆడుతుండగా ముగ్గురు వ్యక్తులు అయ్యలూరి, చెన్నారెడ్డి. నారిపోగు, పుష్పరాజ్ , చెన్నంశెట్టి, వెంకటసుబ్బయ్యల వద్ద నుండి సుమారు 59,000 వేల రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నారు. తదనంతరం వీరిపై కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఓబులేసు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో లైన్మెన్ శివారెడ్డి మృతి



**పులివెందుల పెన్ పవర్ జూలై 7 :** మృతి చెందిన విద్యుత్ లైన్మెన్ శివారెడ్డి. విద్యుత్ లైన్లను సరిచేస్తున్న సమయంలో ఒకసారిగా విద్యుత్ షాక్‌తో శివారెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు.

## ప్రణాళికతో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్..

- జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి





**వైఎస్సార్ కడప పెన్ పవర్ , జులై 07:** ఈ నెల 10న జిల్లాలోని అన్ని ప్రభుత్వ,ప్రవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో,కళాశాలల్లో మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాలను పక్కా ప్రణాళికతో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు రూమ్ హాల్లో మెగా పేరెంట్స్ – టీచర్స్ మీట్ సంసిద్ధత, ఏర్పాట్ల నిర్వహణ పై.. జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఎంఈఓలు ఎం పి డి వోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ....ఈ నెల 10వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రవేట్ ,ఎయిడెడ్ పాఠశాలల్లో,కళాశాలలో మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాన్ని పక్కా ప్రణాళికతో పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలు తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు,దాతలు, పూర్వపు విద్యార్థులకు మిస్ కాకుండా అందరికీ అందాలన్నారు. హెూలిస్టిక్ రిపోర్ట్ కార్డ్స్ అన్ని పాఠశాలలు, కలశాలలకు అందాయో లేదో ఒకసారి చెక్ చేసుకోవాలన్నారు.పదవ తరగతి నుంచి ఇంటర్ వెళ్లిన, స్కూల్స్ మారిన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా హెూలిస్టిక్ రిపోర్ట్ కార్డ్స్ పంపిణీ జాగ్రత్తగా చూసుకోవాలన్నారు.పిల్లల విద్య ప్రమాణాలకు మెరుగు పరిచే ఈ ఈవెంట్ లను అందరూ పండుగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. పాఠశాల గదులతో పాటు పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు, పాఠశాలలను సుందరీకరికరణకు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని పక్కాగా ఏర్పాట్లు చేసుకోవాలని విద్యాధికారులను ఆదేశించారు. మొక్కలను ట్రాన్స్పోర్ట్ చేసేటప్పుడు మొక్కలు డామేజ్ కాకుండా పంపిణీ చేయాలన్నారు. లీప్ యాప్ లో రిజిస్ట్రేషన్ల సంఖ్యను పెంచాలన్నారు. ప్రతి పాఠశాల, కళాశాలలో 2 మినిట్స్ వీడియో 2 ఫోటోగ్రాఫ్లు అప్లోడ్ చేసే విధంగా ఈనెల 8 9 తేదీలలో ట్రైలర్ రన్ నిర్వహించాలన్నారు. ఆరోజు నిర్వహించే కల్చరల్ ఆక్టివిటీస్ పైన దృష్టి పెట్టాలన్నారు. అధికారులందరూ ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా మెగా పేరెంట్స్ కమిటీ మీటింగ్ లను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు,డిఈఓ శంషుద్దీన్ , కడప ఆర్డీవో జాన్ ఇర్విన్,జమ్మలమడుగు ఆర్డీవో సాయి శ్రీ,బద్వేల్ ఆర్డీవో చంద్ర మోహన్, ,కడప మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మనోజ్ రెడ్డి,డ్వామా పిడి ఆదిశేషారెడ్డి, డి.ఆర్.డి.ఏ పిడి రాజ్యలక్ష్మి,జిల్లా పర్యాటకశాఖ అధికారి సురేష్ కుమార్, ఎఫ్ ఓ సోషల్ ఫారెస్ట్రీ శివ కుమార్,వివిధ జిల్లా శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు..

## ఒకటవ తేదిన ఇంటి తలుపుతట్టి పథకాలు ఇస్తున్న ప్రభుత్వం ఇది : దగ్గుపాటి ప్రసాద్





**అనంతపురం పెన్ పవర్ జూలై 7 :** అందుకే ఏడాది పాలనపై ఎటు చూసినా హర్షం వ్యక్తమవుతోంది. సుపరిపాలన తొలిఅడుగు – ఇంటింటికి టిడిపికార్యక్రమంలో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి. 19వ డివిజన్ సాయినగర్ లో తొలి అడుగు–ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం. పెద్ద ఎత్తున పాల్గొన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఇంటింటికీ వెళ్లి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్ని వివరించిన ఎమ్మెల్యే ప్రజల నుంచి మంచి స్పందన..పలు సమస్యలపై విజ్ఞప్తులు.. మరువవంక వలన ఇబ్బంది పడుతున్నా మన్న సూర్యనగర్ వాసులు.. త్వరలోనే నడిమివంక, మరువవంక ప్రొటెక్షన్ వాల్స్ నిర్మిస్తామన్న ఎమ్మెల్యే అర్హులైన అందరికీ ఇళ్ల పట్టాలు, ఇళ్ల నిర్మాణం చేపడుతామని హామీ. ఏడాది కాలంలోనే కీలకమైన హామీలన్నీ నెరవేర్చాం. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన పై ప్రజల్లో పూర్తి స్థాయిలో సంతృప్తి ఉంది నాలుగేళ్లలో ఇంకా చేయాల్సి చాలా ఉంది..ఎమ్మెల్యే దగ్గుపాటి. అనంతపురం జిల్లాను ఆటోమొబైల్, సోలార్ హబ్ గా మారుస్తాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.

## చెన్నారెడ్డి పల్లెలో గుండెపోటుతో టిడిపి నాయకుడు మృతి



**కలసపాడు జూలై 7 పెన్ పవర్ :** కలసపాడు మండలం లోని చెన్నారెడ్డి పల్లె గ్రామానికి చెందిన ముత్తుముల, నారాయణ రెడ్డి (55) సోమవారం తెల్లవారు జామున గుండె పోటుతో మృతి చెందాడు. నారాయణ రెడ్డికి గత మూడు రోజుల నుండి అస్వస్థత కు గురి కావడంతో కడప లో చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం ఆదివారం రాత్రి చెన్నైలోని విజయ ఆసుపత్రికి తరలించగా సోమవారం తెల్లవారుజామున ఆయన చికిత్స పొందుతూ తీవ్ర గుండె పోటుతో మృతి చెందారు. దీంతో చెన్నారెడ్డిపల్లె గ్రామంలో తీవ్ర విషాదఛాయలు ఏర్పడ్డాయి. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి క్రియా శీల నాయకునిగా నారాయణరెడ్డి, పెండ్లమర్రి పంచాయతీలో ఎదిగారు. ఆయన తండ్రి ముత్తుముల నాగిరెడ్డి లెక్కల మాస్టర్‌గా కలసపాడు ఉన్నత పాఠశాలలో సుదీర్ఘకాలం పనిచేసే ఎంతో మంది విద్యార్థులను ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దరు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. నారాయణరెడ్డి మృతి పట్ల పెండ్లిమర్రి గ్రామ పంచాయతీ ప్రజలు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

8వ తేదీన భారీ స్థాయిలో చేపట్టే

## హార్టికల్చర్ ప్లాంటేషన్‌ని విజయవంతం చేయాలి



**అనంతపురం, పెన్ పవర్ జులై 07 :** మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 2.0లో సాక్షులుగా సచివాలయ సిబ్బంది రిజిస్ట్రేషన్, పాఠశాల, కళాశాలలకు కావలసిన మొక్కల రిజిస్ట్రేషన్ లు 100 శాతం పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమంపై అసిస్టెంట్ కలెక్టర్, డిఎఫ్ఓ, డిఈఓ, డివిఈఓ, సమగ్ర శిక్ష ఏపిసి, డిఎంహెచ్ఓ, డ్వామా పిడి, సివిల్ సప్లై డిఎం, డిఎస్ఓ, ఎంఈఓలు, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్లు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఏపీవోలు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 2.0 ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాక్షులను (విట్నెస్) పాఠశాల వారీగా సచివాలయ సిబ్బందిని సరి చూసుకోవాలనీ, ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేయాలని, ఈ ప్రక్రియపై ఎంపీడీవోలు బాధ్యత వహించాలన్నారు. సాక్షులుగా పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉండరాదని, థర్డ్ పార్టీ ఉండాలని, అన్నారు. ఇప్పటివరకు 2,420 పాఠశాలలకు 1,616 రిజిస్ట్రేషన్ చేయగా, 804 పాఠశాలల్లో సాక్షుల నమోదు పెండింగ్ ఉందని, ప్రధానోపాధ్యాయుల లాగిన్ లో 100 శాతం సాక్షుల రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలన్నారు. ప్లాంట్ రిజిస్ట్రేషన్ల స్టాటస్ కు సంబంధించి 4 నుంచి 10వ తరగతి వరకు జిల్లాలో 2,306 పాఠశాలలు ఉండగా, ఇప్పటివరకు 1,358 పాఠశాలల్లో ప్లాంట్ రిజిస్ట్రేషన్లను పూర్తి చేయాలని, మిగిలిన పాఠశాలల్లో ఈ ప్రక్రియను మంగళవారం ఉదయంలోపు వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా పాఠశాలల్లో స్టూడెంట్స్ రిజిస్ట్రేషన్ కూడా మరిన్ని పెంచాలని, విద్యార్థుల చేత జాగ్రత్తగా మొక్కలు నాటించాలని సూచించారు. పాఠశాలలకు మొక్కల పంపిణీ పూర్తిగా చేపట్టాలని, ఇందుకు సంబంధించి గ్రామ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి మానిటర్ చేయాలన్నారు. రైట్ టు ఎడ్యుకేషన్, నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీలో భాగంగా పాఠశాలల్లో, కళాశాలల్లో ఒక స్ఫూర్తితో విద్యార్థుల తల్లిదండ్రులకు స్పోర్ట్స్ యాక్టివిటీలను పీడీలు, పీఈటీలు బాధ్యతగా చేపట్టాలన్నారు. కామన్ మీటింగ్ ఎజెండాలో భాగంగా ఈ కార్యక్రమానికి సంబంధించిన 30 సెకండ్ల వీడియో క్యాప్చర్ చేయాలని, 2 ఫోటోగ్రాఫ్లు తీసుకోవాలని, ప్రపంచ రికార్డు సృష్టించేందుకు ఇది ఎంతో ముఖ్యమని, వాటిని లీప్ యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. ఇద్దరు ఉత్తమ విద్యార్థులను ప్రతి పాఠశాలలో గుర్తించాలన్నారు. సే నోటు డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కల్పించేలా ఏర్పాటులు చేయాలని, ఈ విషయమై పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు. గ్రీన్ పాస్పోర్ట్ కాపీలు మంగళవారం పంపించడం జరుగుతుందని, వాటిని మండలాలకు పంపించేలా చూడాలని, ఇందుకు సంబంధించి ఎక్సెల్ సీట్ లో నివేదిక అందించాలన్నారు. ఆయా పాఠశాలల్లో, కళాశాలల్లో ప్రతిజ్ఞ కాపీలను సిద్ధంగా పెట్టుకోవాలన్నారు. చివరగా ఎస్ఎంసి చైర్పర్సన్ నుంచి వందన సమర్పణ కార్యక్రమం చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రజాప్రతినిధులకు, అందరికీ ఆహ్వానాలు పంపడం 100 శాతం వెంటనే పూర్తి కావాలన్నారు. లీప్ యాప్ లో వంద శాతం స్టూడెంట్స్ రిజిస్ట్రేషన్ పూర్తి కావాలని, అన్ని చోట్లా ఫోటో బోర్డ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 2.0లో బాగా రోజువారిగా చేపట్టాల్సిన కార్యక్రమాలను చేపట్టాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ కార్యక్రమం జరిగే సమయంలో ఎలాంటి విద్యుత్ అంతరాయం ఉండరాదని, ఇందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్పీడీసీఎల్ ఎస్ఈని ఆదేశించారు. పిల్లల హెల్త్ కార్డులో వారి ఆరోగ్య వివరాలను డిఎంహెచ్ఓ సిబ్బంది నమోదు చేయాలన్నారు.

**8వ తేదీన భారీ స్థాయిలో హార్టికల్చర్ ప్లాంటేషన్ నిర్వహణ :** రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 8వ తేదీన భారీ స్థాయిలో చేపట్టే హార్టికల్చర్ ప్లాంటేషన్ ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 2,000 ఎకరాల్లో హార్టికల్చర్ ప్లాంటేషన్ చేపట్టాలని లక్ష్యం ఇవ్వడం జరిగిందని, ఇందుకు సంబంధించి గుంతలు తవ్వే కార్యక్రమాలు పూర్తి అయ్యాయని, లక్ష్యం మేరకు ప్లాంటేషన్ చేపట్టాలన్నారు. ఈ హార్టికల్చర్ ప్లాంటేషన్లో ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు పాల్గొనేలా ఆహ్వానించాలన్నారు. ఈనెలాఖరు నాటికి లక్ష్యం మేరకు పిట్టింగ్, ప్లాంటేషన్ పూర్తి కావాలని, ఈ సీజన్లో మంగళవారం నుంచి చేపట్టే హార్టికల్చర్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని, ఇందులో ఎంపీడీవోలు కూడా పాల్గొనాలని ఆదేశించారు.

## కర్లపాటి ట్రస్ట్ వితరణ - పౌష్టికాహారం పంపిణీ

- చైర్మన్ వెంకట శ్రీనివాసరావు




**భీమవరం పెన్ పవర్ జూలై 7 :** శ్రీ శ్రీ రామానంద సరస్వతి స్వామి వారి ఆశీస్సులతో జూలై మాసానికి పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులకు ఐదు వేల రూపాయల నిత్యవసర వస్తువుల పంపిణీ చేయడం జరిగిందని కర్లపాటి ట్రస్ట్ చైర్మన్ సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. సోమ వారం ట్రస్ట్ కార్యాలయంలో ఈ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. చిన్నారులతోపాటు ఐదుగురు వయోవృద్ధులకు కూడా ఐదు వేల రూపాయల విలువైన నిత్యవసర వస్తువుల్ని అందజేయడం జరిగిందని తెలిపారు. కాగా ఈ కార్యక్రమానికి దేసు రాంచందర్ సహకరించగా, శ్రేయస్సు సంస్థ ప్రతినిది లక్ష్మి, ట్రస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చూసి అసూయతోనే బురద జల్లే ప్రయత్నం : టీడీపీ నేతలు



**గంగవరం, పెన్ పవర్, జూలై 7 :** రంపచోడవరం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి అసూయ తోనే ఎమ్మెల్యే పై వైసీపీ నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు పాము అర్జున్, రాష్ట్ర రైతు సెల్ కార్యదర్శి కనిగిరి రాంబాబు, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ, ఎంపీటీసీ పండా ఆదినారాయణ తదితరులు అన్నారు . సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ రంపచోడవరం నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాలను చూడలేక మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి మా ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పై అసత్య ఆరోపణలు చేస్తూ బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019 నుండి 2024 వరకు ఆమె చేసిందేమీ లేని అభివృద్ధి గురించి ఇప్పుడు మాటలు చెప్పే అర్హత ధనలక్ష్మి కి లేదని, అవినీతికి కేర్ ఆఫ్ అడ్రస్ వైసీపీ నాయకులేనని విరుచుకుపడ్డారు.తాజాగా వ్యవసాయ శాఖ అధికారులపై మాజీ ఎమ్మెల్యే చేసిన ఆరోపణలు కూడా తప్పుడు వని, నిజానికి ఒక వ్యవసాయ అసిస్టెంట్ పై గ్రామస్తులే పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదు చేశారని, అంశాన్ని తెలుసుకోకుండా చేసినట్టు మాట్లాడడం సరికాదని అన్నారు. "మాకు లంచాలు తీసుకొని ఉద్యోగాలు ఇచ్చే సంప్రదాయం లేదు. దళితులను వేధించే, దళిత డాక్టర్ సుధాకర్ ని చంపే రీతీ మాకు లేదు. పోలవరం, రాజధాని నిర్మాణాలను అర్థాంతరంగా నిలిపే చేతులెత్తే పరిస్థితి మాకు రాదు. అభివృద్ధి అంటే అది తెలుగుదేశం పార్టీదే," అని నేతలు స్పష్టం చేశారు.

## "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు పై రివ్యూ మీటింగ్"



**కడప పెన్ పవర్ జూలై 7 :** డాక్టర్ సి.యామిని, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారి సూచనల మేరకు గౌరవ సెక్రటరీ–కం–సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు కడప కోర్టు కాంపౌండ్ లో గల న్యాయ సేవా సదన్ నందు "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు పై రివ్యూ మీటింగ్" నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు, చట్టపరమైన సలహాలు, జైలు విజిట్లు, కేసుల వివరాలు మరియు పరిష్కారము మొదలగు అంశాలను వివరించారు, ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్.హరిబాబు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లు శ్రీమతి ఎమ్ శాంత, ఎం.వినయ్ కుమార్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్లు పి.మనోహర్, ఎం సౌజన్య, ఎన్. నీలకంఠేశ్వర రెడ్డి, షేక్ అక్బర్ అలీ, ఏఎస్.రవితేజ, పి. ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# రూ.23 లక్షలకే దుబాయ్ గోల్డెన్ వీసా.. షరతులు వర్తిస్తాయి




**హైదరాబాద్ పెన్ పవర్:** యూఎఈ జారీ చేసే గోల్డెన్ వీసాలకు ఉన్న ఆదరణ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అంతర్జాతీయ వ్యాపారానికి ముఖద్వారంగా ఉంటున్న దుబాయ్ వైపు చూస్తున్న వారి సంఖ్య అంతకంతకూ ఎక్కువ అవుతున్న సంగతి తెలిసిందే. గోల్డెన్ వీసా జారీ చేసేందుకు ఇప్పటి వరకు అనుసరించిన విధానానికి భిన్నంగా కొత్త తరహా గోల్డెన్ వీసా కార్యక్రమానికి తెర తీసింది దుబాయ్ ప్రభుత్వం.ఇప్పటివరకు ఉన్న నిబంధనల ప్రకారం స్థిరాస్తిలో కనీసం రూ.4.66 కోట్లు లేదంటే వ్యాపారంలో పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టే వారికి గోల్డెన్ వీసాను జారీ చేయటం తెలిసిందే. అందుకు భిన్నంగా కేవలం రూ.23.3 లక్షల ఫీజును చెల్లించటం ద్వారా జీవితకాలం చెల్లుబాటు అయ్యే గోల్డెన్ వీసాను పొందేందుకు వీలుగా కొత్త కార్యక్రమానికి తెర తీశారు. దీన్ని తొలుత భారత్.. బంగ్లాదేశీయులకు మాత్రమే జారీ చేస్తారు. తర్వాతి కాలంలో మిగిలిన దేశాలకు విస్తరించే వీలుందని చెబుతున్నారు.ఈ కొత్త వీసా కోసం రానున్న మూడు నెలల వ్యవధిలో ఐదు వేలకు పైనే భారతీయులు అప్లై చేసుకుంటారని చెబుతున్నారు. భారతీయులకు యూఎఈ గోల్డెన్ వీసా పొందేందుకు ఇదే సరైన సమయమని చెబుతున్నారు. దీని కోసం భారత్ లో రయాద్ గ్రూప్ అనే కన్సెల్టెన్సీని ఎంపిక చేసినట్లు చెబుతున్నారు. ఈ వీసా కోసం అప్లై చేసుకున్న వారి నేపథ్యాన్ని తొలుత తనిఖీ చేస్తారు.క్రిమినల్ రికార్డులు.. యాంటీ మనీలాండరింగ్ నేపథ్యంతో పాటు సోషల్ మీడియా ఖాతాల్ని సైతం తనిఖీ చేస్తారు. ఆర్థికం.. వాణిజ్యం.. సైన్స్.. స్టార్టప్.. ఉద్యోగ సేవల లాంటి మార్గాల్లో యూఏఈ మార్కెట్ కు వారు ఎలా ప్రయోజనం చేకూరుస్తారన్న అంశాన్ని పరిశీలిస్తారు. అనంతరం తుది నిర్ణయం కోసం ప్రభుత్వానికి అప్లికేషన్ ను పంపుతారు. గోల్డెన్ వీసా కోసం అప్లై చేసే వారు దుబాయ్ ను సందర్శించాల్సిన అవసరం ఉండదు. వారు తమ స్వదేశంలో ఉంటూనే అనుమతి తీసుకోవచ్చు.ఈ వీసా పొందిన వారు తమ కుటుంబ సభ్యులను దుబాయ్ తీసుకెళ్లొచ్చు. అసిస్టెంట్లు.. డ్రైవర్లను నియమించుకునే వీలు ఉంటుంది. స్థానికంగా ఏదైనా వ్యాపారం.. ఉద్యోగం చేసుకునే వీలు ఉంటుంది. నామినేషన్ ఆధారిత వీసా జీవితకాలం చెల్లుబాటు అయ్యే వీలుంది. ఈ పైల్ ప్రాజెక్టును తొలుత భారత్.. బంగ్లాదేశ్ లో అమలు చేసి.. తర్వాతి కాలంలో చైనాతో పాటు ఇతర దేశాలకు విస్తరిస్తారని చెబుతున్నారు.

# ప్రాజెక్ట్ విష్ణు: భారత్ రక్షణ రంగంలో సరికొత్త శకం!




**హైదరాబాద్ పెన్ పవర్:** భారతదేశం రక్షణ రంగంలో సరికొత్త చరిత్రను లిఖిస్తోంది. అత్యాధునిక హైపర్‌సోనిక్ ఆయుధాల అభివృద్ధిలో కీలకమైన "ప్రాజెక్ట్ విష్ణు"తో దేశం తన సైనిక శక్తిని గణనీయంగా పెంచుకుంటోంది. ఈ ప్రాజెక్ట్ కింద, రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 12 హైపర్‌సోనిక్ క్షిపణులను అభివృద్ధి చేస్తున్నారు. భారత సైనిక బలగాలకు ప్రపంచ స్థాయి, వేగవంతమైన దాడి , రక్షణ సామర్థ్యాలను అందించడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యం.

**పాకిస్థాన్, చైనాకు దీటైన జవాబు**

ప్రాజెక్ట్ విష్ణు భారతదేశం చుట్టూ పెరిగిన భద్రతా సవాళ్లకు శక్తివంతమైన సమాధానంగా నిలుస్తోంది. పాకిస్థాన్, చైనా వంటి దేశాల నుంచి మాత్రమే కాకుండా బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి ఎదురయ్యే పరోక్ష సవాళ్లకు ప్రతిఘటనగా ఈ హైపర్‌సోనిక్ ఆయుధ శ్రేణులు రూపొందుతున్నట్లు నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇది భారతదేశ రక్షణ వ్యూహంలో కీలకమైన ముందడుగు.

**హైపర్‌సోనిక్ టెక్నాలజీ అంటే ఏమిటి?**

హైపర్‌సోనిక్ ఆయుధాలు అంటే ధ్వని వేగం కంటే ఐదు రెట్లు అధిక వేగంతో ప్రయాణించగల ఆయుధాలు. అంటే ఇవి మాక్ 5 (సుమారు గంటకు 6,000 కి.మీ.) కంటే ఎక్కువ వేగంతో ప్రయాణించగలవు. ప్రస్తుతం ప్రపంచంలో అమెరికా, రష్యా, చైనా మాత్రమే ఈ సాంకేతికతను అభివృద్ధి చేశాయి. ఇప్పుడు భారత్ కూడా ఈ సాంకేతికతను సొంతం చేసుకొని నాలుగో దేశంగా నిలవనుంది, ఇది దేశానికి గర్వకారణం.

**ప్రాజెక్ట్ విష్ణులో భాగంగా అభివృద్ధి అవుతున్న ఆయుధాలు:**

**ET-LDHCM మిసైల్ :** ఇది మాక్ 8 వేగంతో ప్రయాణించే సామర్థ్యం కలిగి, 2,500 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను ఛేదించగలదు.

హైపర్‌సోనిక్ గ్లైడ్ వెహికల్ : ఇది సముద్ర యుద్ధనౌకలపై దాడి చేయగలదు. దీని పరిధి సుమారు 1,500 కిలోమీటర్లు.

హైపర్‌సోనిక్ మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్స్: శత్రు దేశాల హైస్పీడ్ క్షిపణులను అడ్డుకునే ప్రత్యేక రక్షణ వ్యవస్థలు.

స్క్రామ్‌జెట్ ఇంజిన్లు: హైపర్‌సోనిక్ వేగాన్ని సాధించేందుకు ఉపయోగించే అత్యాధునిక ఇంజిన్ టెక్నాలజీ.

హైపర్‌సోనిక్ డ్రోన్లు, డికాయ్‌లు: శత్రు రాడార్‌లను తప్పించే క్లోక్ టెక్నాలజీతో రూపొందుతున్నాయి.

సముద్రం నుంచి, ఆకాశం నుంచి దాడికి సిద్ధం

ఈ ఆయుధాలు కేవలం భూమి ఆధారిత క్షిపణులకే పరిమితం కావు. %ణ=ణూ% నౌకల నుంచి, యుద్ధ విమానాల నుంచి ప్రయోగించగల హైపర్‌సోనిక్ వెర్షన్‌లను కూడా అభివృద్ధి చేస్తోంది. అంతేకాకుండా జలాంతర్గాముల నుంచి ప్రయోగించే వెర్షన్ల పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. ఇది భారత సైనిక దళాల బహుముఖ సామర్థ్యాన్ని పెంచుతుంది.

**స్వదేశీ పరిజ్ఞానం.. భారత్ విజయ రహస్యం**

ఈ ఆయుధాలన్నీ 100% స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో తయారవుతున్నాయన్నది ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకత. ఎలాంటి విదేశీ ఆధారత లేకుండానే అభివృద్ధి చెందుతున్న ప్రాజెక్ట్ విష్ణు, భారత రక్షణ స్వావలంబనకు అసలైన ఉదాహరణగా నిలుస్తోంది. ఇది "ఆత్మనిర్భర్ భారత్" లక్ష్యానికి అనుగుణంగా ఉంది.

**ఆసియాలో పవర్ బ్యాలెన్స్ మారనుంది!**

ప్రాజెక్ట్ విష్ణుతో భారతదేశం ఆసియాలో శక్తివంతమైన సైనిక శక్తిగా ఎదుగుతోంది. మాక్ 8 వేగంతో ప్రయాణించే ఆయుధాలు, శత్రు దేశాల అణు క్షిపణులను సైతం ముప్పు తిప్పలు పెడతాయి. ప్రస్తుతం ప్రపంచంలో ఇలాంటి ఆయుధాలను అడ్డుకునే రక్షణ వ్యవస్థలు ఏ దేశంలోనూ లేవు, ఇది భారతదేశానికి వ్యూహాత్మక ఆధిక్యాన్ని ఇస్తుంది.భారత ప్రభుత్వం 2030 నాటికి పూర్తి స్థాయి హైపర్‌సోనిక్ క్షిపణి వ్యవస్థను సైన్యంలో ప్రవేశపెట్టాలని లక్ష్యంగా పెట్టుకుంది. "ప్రాజెక్ట్ విష్ణు" ద్వారా సైనిక రంగాన్ని మార్చే విధంగా భారత్ ముందుకు సాగుతోంది. ప్రాజెక్ట్ విష్ణు ద్వారా భారత్ హైపర్‌సోనిక్ ఆయుధరంగంలో మైలురాయిని అధిగమిస్తోంది. ఇది కేవలం సాంకేతిక విజయం మాత్రమే కాదు, దేశ భద్రతకు బలమైన పట్టుదల, స్వావలంబనకు సంకేతం. పాకిస్థాన్, చైనా వంటి శత్రు దేశాలపై మరింత ఒత్తిడిని సృష్టించే ఈ ఆయుధ వ్యవస్థలు, రాబోయే భవిష్యత్తులో భారతదేశానికి గ్లోబల్ మిలిటరీ సూపర్ పవర్‌గా ఎదగడానికి బలం చేకూరుస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# బెజవాడ రాజకీయం ఏక ఛత్రాధిపత్యమేనా.. !





**హైదరాబాద్ పెన్ పవర్:** సీనియర్ నాయకులు విజయం సాధించిన నియోజకవర్గాల్లో ఆధిపత్యం, లేదా ఏక ఛత్రాధిపత్యంగా నాయకులు రాజకీయాలు చేస్తున్న పరిస్థితి కనిపిస్తుంది. సాధారణంగా ఎన్నిసార్లు గెలిచినా.. ఒకప్పుడు నాయకులు ప్రజలను పట్టించుకునేవారు. వారి సమస్యలు పరిష్కరించేందుకు ప్రాధాన్యం వచ్చేవారు. అడపా దడపా మాత్రమే సొంత కార్యక్రమాలు చేసుకునేవారు. కానీ, రాను రాను ఈ పరిస్థితి మారిపోయింది. వరుసగా విజయాలు దక్కించుకున్న నాయకులతోపాటు 10 -15 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్న నేతలు ఏకఛత్రాధిపత్యంగా తమ నియోజకవర్గాల్లో రాజకీయాలు చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ముఖ్యంగా విజయవాడ వంటి రాజకీయ చైతన్యం ఉన్న నగరాల్లో ఈ తరహా పరిస్థితి ఎక్కువగా కనిపిస్తుండడం విశేషం. విజయవాడ సెంట్రల్, అదేవిధంగా తూర్పు నియోజకవర్గాల్లో గత ఎన్నికల్లో టిడిపి విజయం దక్కించుకుంది. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో మాత్రం బిజెపి తరఫున సుజనా చౌదరి గెలిచారు. ఆయన సంగతి ఎట్లా ఉన్న.. విజయవాడ తూర్పు, సెంట్రల్ నియోజకవర్గాల్లో మాత్రం ఒకింత రాజకీయాల వేరేగా నడుస్తున్నాయని టిడిపిలోనే చర్చ జరుగుతోంది. మరీ ముఖ్యంగా సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రాజకీయాలు వేరేగా ఉన్నాయని టిడిపి నాయకులు చెబుతున్నారు. వాస్తవానికి బొండా ఉమా అంటే మాస్ నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. తొలుత పారిశ్రామికవేత్తగా ఎదిగిన ఆయన 2014లో తొలిసారి విజయం దక్కించుకున్నారు. ఆ క్రమంలోనే వైసీపీ నాయకులపై విరుచుకుపడడం ద్వారా చంద్రబాబు కనుసన్నల్లో పడ్డారు. దీంతో తనకు మంత్రి పదవి వస్తుందని ఆయన ఆశలు పెట్టుకున్నారు. అయితే అది రాలేదు. తర్వాత 2019లో పరాజయం పాలయ్యారు. గత ఎన్నికల్లో మళ్లీ విజయం సాధించారు. అయితే నియోజకవర్గంలో ఆయన ప్రజలకు చేరువ కాకపోవడంతో పాటు కీలక నాయకులకు కూడా ఆయన అందుబాటులో ఉండడం లేదన్నది ప్రస్తుతం చర్చగా మారింది.


అంతేకాదు పార్టీలో కూడా ఆయన సీనియర్లకు దూరంగా ఉండటం తనకు నచ్చింది చేసుకుంటూ వెళ్లడం అదేవిధంగా వ్యాపారాలు వ్యవహారాల్లో ఎక్కువగా కాన్సన్ట్రేట్ చేస్తున్నారని విమర్శలు పెరుగుతున్నాయి. ఇది సరికాదు అన్నది సీనియర్లే చెబుతున్న విషయం. ఇక తూర్పు నియోజకవర్గంలో 2014 నుంచి వరుసగా విజయాలు దక్కించుకుంటున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చాలా సైలెంట్ గా ఉండే నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. అయితే ఇటీవల కాలంలో ఆయన కూడా పార్టీ నాయకులకు దూరంగా ఉంటూ సొంత వ్యవహారాలు చేసుకుంటున్నారని ఎక్కువగా ఆయన అసలు నియోజకవర్గంలోనే ఉండడం లేదని చర్చ నడుస్తుంది. కీలకమైన విజయవాడలో బలమైన సామాజిక వర్గాలకు చెందిన ఇద్దరు ఇలా చేయటం వల్ల పార్టీకి ఇప్పటికిప్పుడు ఇబ్బందులు లేకపోయినా భవిష్యత్తులో మాత్రం ఇబ్బందులు తప్పవని సీనియర్లు అంచనా వేస్తున్నారు. మరి వీరికి వీరు సరి చేసుకుంటారా లేకపోతే అధిష్టానం వీరిని సరిచేయాలా అనేది చూడాలి. ప్రస్తుతం చంద్రబాబు పిలుపు ఇచ్చిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఈ రెండు నియోజకవర్గాలను ఇప్పటివరకు మొదలు కాలేదు. దీనిని బట్టి వారు ఏ మేరకు పార్టీకి అనుకూలంగా ఉన్నారు అనేది అర్థమవుతుంది. అయితే వారు పార్టీకి అనుకూలంగానే ఉన్నా.. సొంత ప్రనుల్లోనే ఎక్కువ సమయం పెట్టుకోవడం వల్ల విమర్శలు ఎదుర్కొంటున్నారు.

# బాబు వద్దన్నా.. అమెరికా వెళ్లిన రఘురామ.. మొత్తం ఐదుగురు ఎమ్మెల్యేలు అక్కడే..



**హైదరాబాద్ పెన్ పవర్:** ముఖ్యమంత్రి చంద్రబాబు వార్నింగును ఐదుగురు టీడీపీ ఎమ్మెల్యేలు లైట్ తీసుకున్నారా? అనే చర్చ జరుగుతోంది. తానా సభలకు వెళ్లొద్దంటూ సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలిచ్చినప్పటికీ ఐదుగురు ఎమ్మెల్యేలు మాత్రం అమెరికా వెళ్లడంపై కార్యకర్తలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అంతా తప్పనిసరిగా పాల్గొనాలని అధినేత, సీఎం చంద్రబాబు ఆదేశించారు. తానా సభలకు ముందే నిర్వహించిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో 'తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేసి ఎవరైనా తానా, ఆటా అంటే తాట తీస్తానని వార్నింగ్ ఇచ్చారు సీఎం. అయితే సీఎం వ్యాఖ్యలతో దాదాపు 15 మంది ఎమ్మెల్యేలు తమ అమెరికా పర్యటనను రద్దు చేసుకున్నా, ఐదుగురు ఎమ్మెల్యేలు మాత్రం తమ తానా పర్యటనకే మొగ్గు చూపారు. 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు జరిగిన తానా సభల్లో ఐదుగురు ఎమ్మెల్యేలు ప్రత్యక్షం కావడం చర్చకు దారితీస్తోంది.ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలను ధిక్కరించి తానా సభకు వెళ్లిన వారిలో ప్రముఖులు డిప్యూటీ స్పీకర్ రఘురామ రాజు ఉన్నారు. ఆయనతోపాటు నరసారావుపేట ఎమ్మెల్యే అరవిందబాబు, చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ బాబు, నందిగామ, మైలవరం ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, వసంత కృష్ణప్రసాద్ అమెరికా వెళ్లారు. ఈ ఐదుగురిలో రఘురామ, వసంత కృష్ణప్రసాద్ వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చారు. మిగిలిన ముగ్గురు తొలి నుంచి పార్టీలో ఉన్నప్పటికీ పార్టీ క్రమశిక్షణను అతిక్రమించి అమెరికా వెళ్లడమే అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది.అమెరికా వెళ్లిన ఐదుగురు ఎమ్మెల్యేలు అధినేత నుంచి అనుమతి తీసుకున్నారా? లేదా? అనే సందేహం వ్యక్తమవుతోంది. ఎమ్మెల్యేల విదేశీ పర్యటనతో ఐదు నియోజకవర్గాల్లో దాదాపు 15 రోజులు పాటు 'తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించే పరిస్థితి కనిపించడం లేదంటున్నారు. ఈ కార్యక్రమ నిర్వహణపై తెలుగుదేశం పార్టీ ప్రత్యేకంగా పర్యవేక్షిస్తోంది. దీంతో ఎమ్మెల్యేల విదేశీ పర్యటనపై పార్టీకి ముందే సమాచారం ఉండి ఉంటుందని అంటున్నారు.అయితే అధినేత ఆదేశాలను విస్మరించి ఎమ్మెల్యేలు విదేశాలకు వెళ్లడంపైనే అంతా చర్చించుకుంటు న్నారు. సహజంగా తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణకు అధిక ప్రాధాన్యమిస్తారు. ఇక వ్యక్తిగతంగా క్రమశిక్షణకు విలువనిచ్చే డిప్యూటీ స్పీకర్ రఘురామ.. అసెంబ్లీని క్రమశిక్షణతో నడుపుతానని పలుమార్లు చెప్పారు. అలాంటి నాయకుడే అధినేత ఆదేశాలను కాదని అమెరికా వెళ్లడమేంటని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. అయితే రఘురామ ప్రాతినిధ్యం వహిస్తున్న ఉండి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు ఉండటంతో 'తొలిఅడుగు' కార్యక్రమం కొనసాగుతోందని చెబుతున్నారు. కానీ, మిగిలిన నాలుగు నియోజకవర్గాల్లోనే కార్యక్రమం కొనసాగడం లేదని అంటున్నారు.

# ఏఐ మేజిక్.. వందేళ్లకు పైనే బతికించేస్తుందట



**హైదరాబాద్ పెన్ పవర్:** పెద్దోళ్లను కలిస్తే.. నిండు నూరేళ్లు బతకాలన్న ఆకాంక్షను వ్యక్తం చేయటమే కాదు.. నూరేళ్లు బతకాలన్న దీవెనలు అందిస్తుంటారు. మనిషికి పూర్ణాయుర్ధాయం వందేళ్లుగా చెప్పటం తెలిసిందే. మనకు స్వాతంత్ర్యం వచ్చేనాటికి మన దేశ ప్రజల సగటు జీవితకాలం 32 ఏళ్లు. మన దేశంలోనే కాదు ప్రపంచంలోని చాలా దేశాల్లో మనిషి జీవితకాలం తక్కువగా ఉండేది. వైద్య రంగంలో చేపట్టిన పరిశోధనలు.. మార్పులు మనిషి జీవిత కాలాన్ని పెంచేలా చేశాయి. రకరకాల వ్యాధులకు చెక్ పెట్టే టీకాలు అందుబాటులోకి రావటంతో మనలో ఆరోగ్యం పట్ల స్పృహ పెరిగింది. ప్రస్తుతం భారతీయుల సగటు జీవితకాలం 70 ఏళ్లు కాగా.. హాంకాంగ్.. దక్షిణ కొరియా ప్రజల సగటు జీవితకాలం 85 ఏళ్లుగా తేల్చారు. మరి.. రానున్న రోజుల్లో మనిషి జీవితకాలం ఎంతమేర పెరిగే వీలుంది? అన్నదిప్పుడు చర్చగా మారింది. శాస్త్రవేత్తల అంచనాల ప్రకారం 'కృత్రిమమేధ' ఎంట్రీతో మనిషి జీవితకాలం మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.

ఒక అంచనా ప్రకారం 2030 నాటికి.. అంటే రానున్న ఐదేళ్లలో మనిషి జీవితకాలం మరింత పెరుగుతుందని చెబుతున్నారు. కొందరు మనిషి ఆయుర్దాదం 150ఏళ్లకు పెరుగుతుందని చెప్పినా.. అంత కాకున్నా.. వందేళ్లకు పైనే హాయిగా జీవించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఆధునిక వైద్యం అందుబాటులోకి రావటం.. కృత్రిమమేధతో వైద్య రంగం మరింత దూసుకెళ్లే వీలుందని.. ఇవన్నీ మనిషి జీవితకాలాన్ని పెంచేందుకు సాయం చేస్తాయని చెబుతున్నారు.

శరీరంలోని క్రోమోజోముల చివరిభాగంలో ఉండే టెలోమియర్ల పొడుగు వయసు పెరిగే కొద్దీ తగ్గిపోతూ ఉంటుంది.ఈ ప్రక్రియను నిరోధించగలిగితే వృద్ధాప్యాన్ని జయించొచ్చు. సైడ్ ఎఫెక్టులు లేకుండా టెలోమియర్ల పొడుగు తగ్గిపోయే ప్రక్రియను నిరోధించేందుకు శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్నారు. ఇవి ఫలిస్తే మనిషి జీవితకాలం మరింత పెరుగుతోంది. ఇందుకు ఏఐ సాయం చేస్తుందని చెబుతున్నారు.

మనిషిలో వయసు పెరిగే ప్రక్రియను 2032 నాటికి ఏఐ నియంత్రిస్తుందన్న అంచనాలు ఉన్నాయి, అప్పటికి కృత్రిమమేధతో పని చేసే మెడికల్ నానోబోట్లు అందుబాటులోకి వస్తాయని.. ఎవరికైనా ఏదైనా రోగం వస్తే ఏఐ సాయంతో సమస్యను గుర్తించి.. మరమ్మత్తు చేస్తాయని చెబుతున్నారు. అంతేకాదు. మనిషి మెదడులోని సమాచారాన్ని కూడా బ్యాకప్ లా తీయటంలో ఏఐ సాయం చేస్తుందని చెబుతున్నారు అదే జరిగితే.. మనిషి భౌతికంగా లేకున్నా మానసికంగా చిరంజీవిగా మిగిలినట్లు చేయొచ్చని చెబుతున్నారు. మొత్తంగా అందుబాటులోకి వస్తున్న ఏఐతో.. మనిషి నూరేళ్ల కంటే ఎక్కువే బతికేసే పరిస్థితి.

# దేశం కోసం ఆడు... నా ఆరోగ్యం గురించి ఆలోచించొద్దు: ఆకాశ్ దీప్ సోదరి

- ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో 10 వికెట్లు పడగొట్టిన పేసర్ ఆకాశ్ దీప్
- ఈ ప్రదర్శనను క్యాన్సర్‌తో పోరాడుతున్న సోదరికి అంకితం
- తమ్ముడి విజయంపై సోదరి జ్యోతి సింగ్ భావోద్వేగ స్పందన
- తాను క్యాన్సర్ మూడో దశలో ఉన్నట్లు ఆమె వెల్లడి
- నా గురించి ఆందోళన పడకుండా దేశం కోసం ఆడమని చెప్పానన్న సోదరి
- తండ్రి, అన్నయ్య లేని లోటు తీరుస్తూ తమ్ముడే కుటుంబాన్ని నడిపిస్తున్నాడని ఉద్వేగం




**హైదరాబాద్ పెన్ పవర్:** ఒకవైపు క్యాన్సర్ మహమ్మారితో పోరాడుతున్న సోదరి.. మరోవైపు దేశం కోసం ఆడుతూ అద్భుత ప్రదర్శన చేసిన తమ్ముడు! ఇంగ్లాండ్‌తో జరిగిన ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో భారత పేసర్ ఆకాశ్ దీప్ సాధించిన ఘనత, దాని వెనుక ఉన్న భావోద్వేగభరిత కథ ఇది. ఈ టెస్టులో 10 వికెట్లు పడగొట్టి సత్తా చాటిన ఆకాశ్ దీప్, తన ప్రదర్శనను క్యాన్సర్‌తో పోరాడుతున్న తన సోదరి జ్యోతి సింగ్‌కు అంకితమిచ్చాడు. ఈ విషయంపై జ్యోతి సింగ్ స్పందిస్తూ ఉద్వేగానికి లోనయ్యారు.

"ఆకాశ్ ప్రదర్శన దేశం గర్వపడేలా చేసింది. పది వికెట్లు తీయడం చూసి చాలా సంతోషపడ్డాను. ఈ కష్ట సమయంలో మా కుటుంబంలో ఆనందాన్ని నింపాడు" అని జ్యోతి సింగ్ తెలిపారు. తాను క్యాన్సర్ మూడో దశలో ఉన్నానని, కనీసం ఆరు నెలల చికిత్స అవసరమని వైద్యులు చెప్పినట్లు ఆమె వెల్లడించారు. ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లే ముందు ఎయిర్‌పోర్ట్‌లో కలిసినప్పుడు, "నా గురించి ఆందోళన పడొద్దు, దేశం కోసం బాగా ఆడు" అని మాత్రమే చెప్పానని ఆమె గుర్తుచేసుకున్నారు. మ్యాచ్ ముగిశాక ఆకాశ్ వీడియో కాల్‌లో మాట్లాడాడని, "కంగారు పడొద్దు, దేశం మొత్తం మనకు అండగా ఉంది" అని ధైర్యం చెప్పాడని జ్యోతి సింగ్ కన్నీటి పర్యంతమయ్యారు. "మా నాన్న, అన్నయ్య మరణించినప్పటి నుంచి తమ్ముడే కుటుంబాన్ని నడిపిస్తున్నాడు. ఇలాంటి సోదరుడు ఉండటం చాలా అరుదు. అతను వికెట్ తీసినప్పుడల్లా మా వీధిలోని వారంతా చప్పట్లతో సంబరాలు చేసుకున్నారు" అని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. మొదట తన అనారోగ్యం గురించి మీడియాలో మాట్లాడటం ఇష్టం లేకపోయినా, తనపై ప్రేమతో ఆకాశ్ భావోద్వేగానికి గురై ఈ అంకితం ఇచ్చాడని ఆమె వివరించారు.

# మాటతో కాదు ఆటతోనే సమాధానమిచ్చాడు.. గిల్ దెబ్బకు ఇంగ్లాండ్ జర్నలిస్ట్ మాయం






**హైదరాబాద్ పెన్ పవర్:** ఎడ్జ్ బాస్టన్ విజయం టీమిండియాలో జోష్ నింపింది. తొలి టెస్టులో ఓడిపోయి తీవ్ర ఒత్తిడిలో బరిలోకి దిగిన గిల్ సేన విజయంపై మ్యాచ్ కు ముందు వరకు ఎవరికీ పెద్దగా అంచనాలు లేవు. అందులో కూడా ఎడ్జ్ బాస్టన్ లో రికార్డ్స్ టీమిండియాకు ఘోరంగా ఉన్నాయి. 8 మ్యాచ్ ల్లో 7 మ్యాచ్ ల్లో ఓడిపోయి.. ఒక మ్యాచ్ డ్రా తో సరిపెట్టుకుంది. దీంతో మ్యాచ్ కు ముందు ఇంగ్లాండ్ జట్టు క్లియర్ ఫేవరేట్ గా బరిలోకి దిగింది. అయితే అందరి అంచనాలను తలక్రిందులు చేస్తూ టీమిండియా ఏకంగా 336 పరుగుల తేడాతో భారీ విజయాన్ని సాధించి ఇంగ్లాండ్ కు దిమ్మ తిరిగే షాక్ ఇచ్చింది.

రెండో టెస్టుకు ముందు గిల్ ను ఇంగ్లాండ్ జర్నలిస్ట్ తన ప్రశ్నతో ఓవరాక్షన్ చేశాడు. "ఇప్పటివరకు ఇండియా ఎడ్జ్ బాస్టన్ లో గెలవలేదు. మీ జట్టు గెలవగలదని మీరు అనుకుంటున్నారా.." అని అడిగాడు. విజయం తర్వాత గిల్ తన చమత్కారంతో జర్నలిస్ట్ పై సెటైర్ వేశాడు. గిల్ మాట్లాడుతూ.. " నా అభిమాన జర్నలిస్ట్ నాకు కనిపించడం లేదు. అతడిని నేను చూడాలేమో.." అని అన్నాడు. గిల్ మ్యాచ్ కు ముందు ఎలాంటి అసహనానికి గురవ్వలేదు. గెలిచిన తర్వాతే తనదైన శైలిలో సమాధానమిచ్చాడు.

"నేను గణాంకాలను లేదా చరిత్రను నమ్మను అని చెప్పాను. 50-60 సంవత్సరాల చరిత్రలో మేము 7 మ్యాచ్ లను (ఎడ్జ్ బాస్టన్ లో) వేర్వేరు కోర్సుల్లో ఆడాము. వేర్వేరు జట్లు ఇక్కడకు వచ్చాయి. ఇంగ్లాండ్ కు ఇక్కడికి వచ్చిన అత్యుత్తమ భారత జట్టు ఇదేనని నేను నమ్ముతున్నాను. వారిని ఓడించి ఇక్కడి నుండి సిరీస్ గెలవగల సామర్థ్యం మాకు ఉంది. మనం సరైన నిర్ణయాలు తీసుకుంటూ, పోరాడుతూ ఉంటే, ఈ సిరీస్ గుర్తుంచుకోవలసిన సిరీస్ లలో ఒకటి అవుతుందని నేను భావిస్తున్నాను". అని గిల్ మ్యాచ్ తర్వాత జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్ లో అన్నాడు.

ఈ మ్యాచ్ విషయానికి వస్తే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అత్యద్భుత బ్యాటింగ్‌కు తోడు ఆకాశ్ దీప్ (10/187) రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి పది వికెట్లతో కెరీర్ బెస్ట్ బౌలింగ్‌తో విజృంభించడంతో ఐదో రోజు, ఆదివారం ముగిసిన రెండో టెస్టులో 336 రన్స్ తేడాతో ఇంగ్లండ్‌పై అఖండ విజయం అందుకుంది. ఇండియా ఇచ్చిన 608 రన్స్ టార్గెట్ ఛేజింగ్‌లో ఓవర్‌నైట్ స్కోరు 72/3తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లిష్ టీమ్ 68.1 ఓవర్లలో 271 కే కుప్పకూలి చిత్తుగా ఓడింది. దాంతో ఇండియా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 1%-%1తో సమం చేసింది.

తొలి ఇన్నింగ్స్ లో ఇండియా 587 పరుగులు చేస్తే.. బదులుగా ఇంగ్లాండ్ 407 పరుగులకు ఆలౌట్ అయింది. రెండో ఇన్నింగ్స్ లో 6 వికెట్ల నష్టానికి టీమిండియా 427 వద్ద డిక్లేర్ చేసింది. 608 పరుగుల లక్ష్య ఛేదనలో ఇంగ్లాండ్ 271 పరుగులకు ఆలౌట్ అయింది. రెండు ఇన్నింగ్స్ ల్లో కలిపి 430 పరుగులు చేసిన గిల్ కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

# బ్రాడ్‌మాన్ అసాధ్యమైన రికార్డ్ గిల్ బ్రేక్ చేస్తే చూడాలని ఉంది: సునీల్ గవాస్కర్






**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా కొత్త టెస్ట్ కెప్టెన్ శుభమాన్ గిల్ తన తొలి సిరీస్ లోనే అత్యుత్తమ ఫామ్ తో చెలరేగుతున్నాడు. తన బ్యాటింగ్ తో గిల్ ప్రపంచ క్రికెట్ లో తన ఉనికిని చాటుతున్నాడు. కెప్టెన్ గా బాధ్యతలు స్వీకరించిన తొలి సిరీస్ లోనే వరుస సెంచరీలతో హోరెత్తించాడు. లీడ్స్ వేదికగా జరిగిన తొలి టెస్టులో 147 పరుగులు చేసిన గిల్.. ఆదివారం (జూలై 6) ఇంగ్లాండ్ తో ఎడ్జ్ బాస్టన్ లో జరుగుతున్న రెండో టెస్టులో 30 ఫోర్లు, 3 సిక్సర్లతో 269 పరుగుల మారథాన్ ఇన్నింగ్స్ ఆడాడు. ఇక రెండో ఇన్నింగ్స్ లో 161 పరుగులు చేసి ఔరా అనిపించాడు. ఓవరాల్ గా తొలి రెండు టెస్టుల్లో గిల్ 585 పరుగులు చేయడం విశేషం. సిరీస్ లో మరో మూడో టెస్టులు మిగిలి ఉన్నాయి. మొత్తం 6 ఇన్నింగ్స్ ల్లో గిల్ మరో 390 పరుగులు చేయగలిగితే ఒక అసాధ్యమైన రికార్డ్ తన ఖాతాలో వేసుకోనున్నాడు. ఒక టెస్ట్ సిరీస్ లో అత్యధిక పరుగులు చేసిన రికార్డ్ ఆస్ట్రేలియా దిగ్గజ ఆటగాడు డాన్ బ్రాడ్ మాన్ పేరిట ఉంది. 1930 యాషెస్ సిరీస్ లో ఇంగ్లాండ్ పై బ్రాడ్ మాన్ 974 పరుగులు చేసి ఒకే సిరీస్ లో అత్యధిక పరుగులు చేసిన రికార్డ్ ను తన పేరిట లిఖించుకున్నాడు. 95 సంవత్సరాలైనా ఈ రికార్డ్ ఇప్పటివరకు పదిలంగా ఉంది. బ్రాడ్ మాన్ రికార్డ్ గిల్ బ్రేక్ చేతే చూడాలని టీమిండియా దిగ్గజ బ్యాటర్ సునీల్ గవాస్కర్ కోరుకుంటున్నాడు. గవాస్కర్ మాట్లాడుతూ.. "బ్రాడ్ మాన్ 974 పరుగుల రికార్డ్ గిల్ బ్రేక్ చేసి ఒకే సిరీస్ లో 1000 చేస్తే అంతకంటే ఆనందం మరొకటి ఉండదు. ప్రతి ఒక్కరూ ఈ రికార్డ్ బ్రేక్ చేయడం అసాధ్యమని భావిస్తున్నారు. కానీ గిల్ ఈ రికార్డ్ బ్రేక్ చేయగలిగితే చూడాలని ఉంది. లార్డ్స్ లో జరగబోయే మూడో టెస్టుల్లో గిల్ నా 774 పరుగుల రికార్డ్ బ్రేక్ చేయడం ఖాయం. రికార్డ్స్ బద్దలు కొట్టడానికే ఉన్నాయి". అని గవాస్కర్ అన్నాడు.

# చీరలో సంయుక్తా.... ట్రెడిషనల్ టచ్‌తో గ్లామర్ ట్రీట్



సాంప్రదాయ చీరలో మాళవిక చూడముచ్చటగా ఉంది



టాలీవుడ్‌లో తనదైన నటనతో గుర్తింపు పొందిన సంయుక్తా, ఇప్పుడు తన గ్లామర్ ఫోటోషూట్లతో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఈ చీర లుక్ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. బ్లష్ పింక్ కలర్ ఎంబ్రాయిడరీ చీరలో మెరిసిపోతూ, ట్రెడిషనల్ జ్వెలరీ, గజ్రాతో ఆమె లుక్‌కు ఫ్యాషన్ ప్రపంచం పాజిటివ్ గా రెస్పాండ్ అవుతోంది. ఈ ఫోటోషూట్‌లో ఆమె ధరించిన చీర, బ్లౌజ్ డిజైన్, మేకప్ నుంచి హెయిర్ స్టైలింగ్ వరకు ప్రతీదీ మినిమలిస్టిక్‌గా ఉండేలా స్టైలింగ్ టీమ్ ప్లాన్ చేసింది. నాజూకు హావభావాలతో రిఫైన్‌డ్ మేకప్, మాయ చూపే చూపులతో సంయుక్తా ఎక్స్‌ప్రెషన్స్ మనసుల్లో చెరగని ముద్ర వేసింది. సాధారణ చీరను కూడా ఓ కళాఖండంగా మార్చగలిగే టాలెంట్ ఆమె సొంతమని ఈ ఫోటోలు మరోసారి నిరూపించాయి.

అంతేకాదు, సంయుక్తా కెరీర్ పరంగా కూడా ఇప్పుడు సూపర్ పేస్‌లో ఉంది. నిఖిల్ హీరోగా తెరకెక్కుతున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ స్వయంభులో ఆమె హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రం భారీ అంచనాలతో తెరకెక్కుతోంది. ఇందులో ఆమె పాత్రలో గ్లామర్‌తో పాటు బలమైన ఎమోషన్ కూడా ఉంటుందని టాక్. ఈ సినిమాతో పాటు మలయాళ స్టార్ మోహన్ లాల్, హీరో రామ్‌తో కూడా ఓ భారీ సినిమాలో నటిస్తోంది. పలు భాషల్లో తన క్రేజ్ పెంచుకుంటున్న సంయుక్తా, ఒకవైపు కమర్షియల్ సినిమాలు చేస్తూ.. మరోవైపు నటనకు అవకాశమిచ్చే కంటెంట్ డ్రివన్ పాత్రలను కూడా ఎంచుకుంటోంది. ఇటీవలి కాలంలో శర్వానంద్, బెల్లంకొండ శ్రీనివాస్ సినిమాలకు కూడా ఆమె పేరు తెరపై వినిపిస్తోంది. ఇక సోషల్ మీడియాలో ఆమె యాక్టివిటీ చూస్తే, ప్రతి లుక్‌తో ఫ్యాషన్ లవర్స్‌కి ప్రేరణనిచ్చేలా ఉంటోంది. ఈ ఫోటోషూట్‌తో మరోసారి ఆమె అందం, అభిరుచి, ఆత్మవిశ్వాసం సోషల్ మీడియాలో అందరినీ ఆకట్టుకుంది.



నేహా మాలిక్: ఆమె ఆకర్షణతో హృదయాలను మండించడం

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com